REGISTERED NO. 1118. విడిపత్రిక అణా.

అనుబంధము

ఆంధ్రపత్రిక

314386

ANDHRA PATRIKA DAILY.

Post Box No 212 — Founder - K. NAGESWARA RAO — Telephone No. 2544

సంపుటము ౨౫ | చెన్నపట్టణము 1938-వ సం॥ ఆగస్టునెల 21-వ తేది ఆదివారము | సంచిక ౧౧౬

Vol. 25 | MADRAS SUNDAY 21th AUGUST 1938 | No. 116

విదేశసైనికుల తొలగించుట: ఫ్రాంకోసేనాని సమాధానము

ఇటలీ యింకను సైన్యముల బంపుచున్నదను ఆరోపణ

ఇంగ్లాండు — ఇటలీ ఒడంబడిక సమకూడునా?

బ్రిటిషు స్టీమరు పై బాంబులు

ఫ్రాంకోసేనాని జవాబు

లండను, ఆగస్టు 20:—

ఫ్రాంకోసేనాని బ్రిటిషువారికొసంగిన ప్రకటనలో యీ రాత్రి ఒకటిగా వ్రాసినట్లు "సండే టైమ్సు" పత్రిక విలేఖరి తెలియజేయుచున్నాడు.

స్పెయినులోని విదేశీయ సైనికులను స్పెయినులోనుండి తొలగించుటకు ఫ్రాంకోసేనాని పూర్తిగా నిరాకరించుట లేదు. కాని, అట్టి విదేశీయ సైనికులను తొలగించిన పిమ్మటనే, స్పెయినులోని ఉభయపక్షములవారికిని సమరస్వత్వములు కలుగజేయబడుననియు, ఎవరు జయించినదీ వారే యని యంగీకరింపబడు నియమ ధర్మసిద్ధాంతమును ప్రతిపాదించుట ఎంతమాత్రము లేదని ఫ్రాంకోసేనాని వాదించుచున్నాడు.

ఇటువంటి సమాధానమునకు రష్యా ఆమోదించునని తోచుటలేదు.—అని సండేటైమ్సు విలేఖరి వ్రాయుచున్నాడు.

ఫ్రాంకో పంపిన ప్రత్యుత్తరము లండనుకు చేరినది. 22-8-38 తేదిన అది ప్రకటింపబడును. బ్రిటిషు విదేశాంగ మంత్రి హాలిఫాక్సు ప్రభువు హౌస్ వేల్సులో సెలవుదినములనుగడపుచున్నారు. 22-8-38 తేదీకి లండనుకువిచ్చేసి తాటస్థ్యసంఘ సభ్యులతో యీ విషయమై సంప్రతించెదరు. అంతవరకును ఫ్రాంకోసేనాని వ్రాసిన జవాబులోని విషయములు వెల్లడిచేయబడవు.

లండను, ఆగస్టు 19:—

ఇటలీప్రభుత్వము తిరిగి కొన్ని సేనలను స్పెయినుకు పంపి ఫ్రాంకోసేనానికి సాయము చేయుచున్నదని తెలియుచున్నది. అందువలన రోములో నున్న బ్రిటిషు రాయబారి యగు సర్ నోలుబార్లెనుగారు ఇటలీ విదేశాంగ మంత్రి యగు కియానోగారిని నిన్న కలిసికొని మాట్లాడిరి. సర్ నోలుగారికి జవాబు పంపెదమని కియానోగారు చెప్పిరట. కాని జవాబును ఇంకను పంపలేదు.

ఆంగ్లో-ఇటాలియను ఒడంబడిక

రోము, ఆగస్టు 19:—

స్పెయిను యుద్ధములో ఇటలీ పాల్గొనరాదని ఇంగ్లండు కోరుచున్నది. ఆంగ్లో-ఇటాలియను ఒడంబడిక సమగ్రంగా నెరవేరుట కిదియొక ప్రధానాంశమై యున్నది. ఆ ఒడంబడిక నెరవేరవలెనని ఇటలీ కుతూహలముతోనే యున్నది. కాని, స్పెయినులో ఫ్రాంకోపక్షమునకే విజయము కలిగితీరవలెనని ఇటలీ పట్టుదలతో నున్నది. ఆపట్టుదలను ఇటలీ విడనాడుట లేదు. ఎబ్రో యుద్ధరంగంలో ఫ్రాంకోసేనానికి జయము కలుగుటకల్ల స్పెయినుయుద్ధ మిశ్రత్వములోనే ముగియ గలదనియు ఫ్రాంకోసేనాని జయలక్ష్మిని చేపట్టగలడనియు ఇటలీలో తిరిగి ఉత్సాహోద్వేగము కలిగినది. ఇక స్పెయిను యుద్ధమును త్వరలో ముగించవలెనే సంకల్పంహటి కలిగినది.

స్పెయినులోని ఇటాలియను బాలంటీరు సైనికులను ఇటలీనాయకు రప్పించవలెనని ఇంగ్లాండు కోరుచున్నది. అపరతు నెరవేరినయెడలనే ఆంగ్లో-యిటాలియను ఒడంబడిక నెరవేరగలదు. కాని, స్పెయినుప్రభుత్వ పక్షమువారొకంగిన జవాబులో నిర్ణయించిన మరకులు ఇటలీకి అంగీకారయోగ్యంగా లేదు కాబట్టి ఫ్రాన్సుకు, ఇటలీకిమధ్య ఏర్పడిన భేదభావమును తొలగించి ఇరువురకు సమాధానమేర్పరచుటకు ఇంగ్లాండుకు సాధ్యమగునట్లుగా కన్పించుట లేదు.

ఇటలీ విదేశాంగ మంత్రి ఇంకను జవాబు యివ్వలేదు. అందువల్ల ఆంగ్లో-యిటాలియను ఒడంబడిక అమలుజరిగేటట్లుగా లేదు.

స్పెయిను యుద్ధము అటో యిటో త్వరగా తేలరాదు. అది తేలియెడలను, ఫ్రాంకోసేనానికి విజయముకలిగియెడలను, స్పెయినులోని ఇటలీ సేనలు ఇటలీకి రప్పింపబడగలవు. ఆ విధముగా వాలంటీర్లు రప్పింపబడినయెడల, ఇంగ్లాండు కోరిన మరకు ఇటలీ నెరవేర్చినట్లగును అట్టిచో ఇంగ్లాండు-ఇటలీ ఒడంబడికలోని యితరమరకు లన్నియును అమలులోనికి రాగలవు.

తాటస్థ్యసంఘమువారి లేఖకు ఫ్రాంకోసేనా నిచ్చిన జవాబును ప్రకటించుటవల్ల విదేశీయ సైనికులను స్పెయినునుండి తొలగించే విషయము పరికింతకాలమువరకు నిలిపియుంచబడునని సూచించుచున్నారేమో తెలియదు. ఈలోపుగా, స్పెయినుప్రభుత్వ పక్షమునకే జయముకలిగి వ్యవహారమంతయును ఒక్కమారుగానే పరిష్కారము గలదనియే యూహింపబడుచున్నదో తెలియదు.

ఎబ్రోనదీతీరయుద్ధము

సాలమాంకా, ఆగస్టు 2 :—

ఎబ్రోనది కడివైపుబడ్డున ప్రభుత్వపక్షము వారి స్థావరములు కొన్నికలవు. అటి ప్రభుత్వ సేనలమీదకు ఫ్రాంకోసైన్యములు దండెత్తివచ్చెను. ఈపోరాటములో ప్రభుత్వ సేనలలో పేలకొలదిజనులు నష్టమైరి. యుద్ధసామగ్రిసూడా చాల నష్టపడియెను. సైనికయుద్ధయంత్రములకు ఎక్కువగా అక్కరపడవచ్చెడి అనేకము లైన ఆయుధపుపట్టులను ఫ్రాంకోసైన్యములు ఆక్రమించుకొనెను. అందువల్ల ప్రభుత్వసేనలు చాలా చిక్కులపాలైయున్నవి అని ఫ్రాంకోపక్షమువారొక ప్రకటన గావించిరి.

నగరములపై బాంబు ప్రయోగములు : బ్రిటిషుకమిటీ విచారణ

బార్సిలోనా, ఆగస్టు 17:—

పట్టణములమీదను పల్లెలమీదను విమానముల నుండి బాంబులనువేయుట ఏరీతిగా జరుగుచున్నదో విచారణచేయుటకు బ్రిటిషుకమిటీయొకటి స్పెయినుకు వచ్చెను. బార్సిలోనాకు యీ కమిటీ విచ్చేసి 24 గంటలు అయినకూలేదో బార్సిలోనా నగరముపై బాంబులు వేయుటకు విమానములు వచ్చుచున్నవనే అలజడి ముమ్మరుకలిగెను. ఈనగరముపై విమానములు బాంబులనుప్రయోగించుట కిది 100వపర్యాయము. నేటి ఉదయము 8 విమానములు వచ్చి నగరమధ్యమందే బాంబులనువేసెను.

14 మంది మరణించిరి. 90 మంది గాయపడిరి.

బర్గోసు, ఆగస్టు 19:—

ఫ్రాంకు సేనలు నేటి ఉదయము ఎబ్రోయుద్ధరంగంలో తీవ్రంగా పోరాటం సాగించెను. మెరాకో పటాలములు యుద్ధరంగములోనికి వచ్చెను. పోరాటము సాగుచునే యున్నది.

బ్రిటిషుస్టీమరుపై బాంబులు

బార్సిలోనా, ఆగస్టు 19:—

"స్టాన్ బ్రూకు అనే బ్రిటిషుస్టీమరుపై బిల్లాగార్షియా అనేరేవుపట్ట, అయిదు విమానాలు వచ్చి బాంబులు వేసెను." ఆంగ్లేయ మునిగిపోవుటను ఆరంభించెను.

అకు యిప్పుడు సముద్రతీరమునకు లాగబడుచున్నది. ప్రాణాపాయము లేదియులేవు.

పాలస్తీనా

హౌబ్రానులో అరాజకము

బార్కలీబ్యాంకు మూయుట

దేశమంతా కర్ఫ్యూ ఉత్తరువు

జెరూసలెం, ఆగస్టు 20:—

పాలస్తీనా దేశమంతటను రాత్రిరాత్రులు గోడ్లలోనుగూడ రాత్రులందు బయట తిరుగరాదను ఉత్తరువు జారీచేయబడెను. నగరములందు గ్రామములందు సైన్యము లుండు కొన్నిచోటులందు మాత్రము యీ ఉత్తరువు అమలు జరుగదు.

ఆక్రియందు కొట్లాటలలో 41 దుండగీండ్రు చనిపోయిరి. మొత్తము సుమారు 60 మంది చనిపోయి యుందురు.

హీబ్రాను, నెట్లుసు, తుల్కరాములందున్న బార్కులీసు బ్యాంకు శాఖలు యిటీవల తిరుగుబాటు దారులు దోచినందున ధనము తగ్గిపోయి మూసివేసినవి. విదేశములనుండి గూడ యీబ్యాంకునకు ధన సహాయము వచ్చుట లేదు.

ఈ వర్షరము మొదటి ఆరునెలలలో 147 హత్యలు, 1062 మందిపై కత్తిపోట్లు పాలస్తీనా దేశమంతటిలో జరిగెను.

హీబ్రానులో ఒకరాత్రి ఎక్కువ దౌర్జన్యము జరిగి ఒక బ్రిటిషు పోలీసుజమాను, ఒక అరబు జమాను చనిపోయిరి. బ్రిటిషుసేన వచ్చి తిరుగుబాటుదారులను తరిమివేసి చుట్టుపట్లనున్న కొండలన్నింటిని ఆక్రమించినది.

నిన్న రాత్రి కొండలనుండి బలత్తరమగు విద్రోహులజట్టు దిగినపుడు బ్రిటిషు అరబ్బు పోలీసుదళము చిన్నదైనను వారి నెదుర్కొని నిరోధించెను. అయినను వారు పోస్టాఫీసును, బార్కిలీసుబ్యాంకును తగులబెట్టిరి.

విమానప్రమాదము

కాలిఫోర్నియాలోని ప్రమాదమున పడిపోయిన ఒక విమానమునందు ఒక ఉద్యోగి, ఒక పైలటు కడు చనిపోయిరి. ఒక ఇంగ్లాండు జమాను, ఒక సాక్సోనుడు చనిపోయిరి. (రూటరు)

ఎబ్రోరంగము

సారగోసా, ఆగస్టు 20:—

ఎబ్రోనదీతీరమందు ఎండవేడిమిలో దుమ్ము దుమారము చెలరేగుచుండగా ఫ్రాంకోసేనాని యొక్క విమానములు తండోపతండములుగరచ్చి ప్రభుత్వసేనలపై బాంబులవర్షమును కురిపించెను. అచట ప్రభుత్వసేన ఒకలక్ష ఉండెను. వైరికులు ఆ బాంబులపై ఆహుతి యగుచున్నారు. అది యొక ప్రత్యక్షనరకముగా నున్నది. ఫ్రాంకోసేనల బలము అంతకంతకు వృద్ధియగుచున్నది. వారు అనేక దుర్గములను ఆయువు పట్టులను ఆక్రమించుచున్నారు. (రూటరు)

ఎబ్రోయుద్ధరంగం

ఫ్రాంకోసేనలు తరుమబడెను

బార్సిలోనా, ఆగస్టు 18:—

ఎబ్రోనదీతీరరంగమందు అనగా గాంజేశాపు ఆగ్నేయదిశగా ఫ్రాంకోసేనలు దండెత్తివచ్చెను కాని వెనుకకు తరుమబడెను. ఫ్రాంకోసేనలు కొన్ని రూపుమాపబడెను.

ఎస్టిమదుర రంగమందు గరమంగళవారము నాడు ఫ్రాంకోసేనలు ఆక్రమించినప్రదేశాలనుండి వారు తరిమివేయబడిరి. (రూటరు)

హంగరీ - జర్మని

రాయబారముల సన్నాహము

మంత్రుల బెర్లిను ప్రయాణము

బుడాపెస్టు, ఆగస్టు 20:—

అడ్మిరలు హార్తీ భార్య, ప్రధాని ఇమ్రెడి విదేశాంగ మంత్రి కన్యా యితర ప్రధానోద్యోగులను నేడు జర్మనీ పోవుచున్నారు. వారి సన్మానమునకై జర్మనీలో చాల గొప్పయేర్పాటులు జరుగుచున్నవి. ఈ వార్తయు, బిటిలుఏంటె దేశములుగూడ హంగరీతో సఖ్యతచేసికొన జూచుచున్నవను వార్తయు హంగరీ ప్రజలను ఆనందమున ముంచివేసెను. తమ దేశమునకింత ప్రాధాన్యత వచ్చినదని సంతసించుచున్నారు.

వియన్నాలో వారిని డా॥ పిస్కాస్టు తరితరోద్యోగులు సన్మానించి, జకోస్లావాకియాలోనున్న అల్పసంఖ్యాధిక్యగణము హంగరీనివాసుల హక్కులగూర్చియు, హంగరీకి సమానపైనికహోదా ఒసంగుటగూర్చియు చర్చింతురు.

బెర్లిను, ఆగస్టు 20: —

అడ్మిరలుహార్తీ వారిబృందము సురక్షితముగ ప్రయాణముచేయుటకు అన్నియేర్పాటులు చేయబడినవి. త్రోవంతయు జర్మనీ హంగరీ పతాకములతో అలంకరించబడెను.

హార్తీగారిభార్య సోమవారంనాడు కలులో జర్మనీయొక 30,000 టన్నుల మూడవయుద్ధనౌక ప్రారంభోత్సవమును జరుపును. హిట్లరు, నాజీ నాయకులు ఆసభకు వస్తారు. (రూటరు)

జర్మనీరాబడి హెచ్చుట

బెర్లిను, ఆగస్టు 19:—

జర్మనీలో పన్నులవలనను, సుంకములవలనను రాబడి గణనీయవర్ధనము 1932-33 సం॥రాబడి కన్న రెండింతలున్నది. 33 లో జర్మనీయందు ఆర్థికమాంద్యము చాలయెక్కువగ నుండెను.

ప్రభుత్వరాబడి యిపుడు 14,0000 లక్షల మార్కులు. ఇదినిరుటికన్న 2౯,0 0 లక్షలు, 1929-30 కన్న 48000 లక్షల మార్కులు యెక్కువ.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశము

సెప్టెంబరు 21 తారీఖున జరుగును

అ. భా. కా. కమిటీసభ 23 తారీఖున

కలకత్తా, ఆగస్టు 20:—

రాబోవు కాంగ్రెస్ వర్కింగుకమిటీ సమావేశము బొంబాయిలో సెప్టెంబరు 21, 22 తారీఖులలో జరుగునని అసోసియేటెడ్ ప్రెస్ వారికి సమ్మతముగా తెలియుచున్నది. అ. భా. కా. కమిటీసభ 23 తారీఖున జరుగునట్లు నిర్ణయింపబడినది.

కాంగ్రెస్ మహాధ్యక్షుడు సుభాష్ చంద్రబోసుగారు అలహాబాదునందలి కాంగ్రెసు కార్యాలయమునకు వారికిని, బొంబాయి యందలి సర్దార్ పటేలుగారికిని, మీరటుగాంధి ఆశ్రమములో మకాముచేయుచున్న కాంగ్రెస్ కార్యదర్శి కృపాలినీగారికిని ఈ క్రిందితంతి నంపియున్నాడు:—

"వర్కింగ్ కమిటీసభ 21, 22 తారీఖులలోను, అ. భా. కా. కమిటీసభ 23 నున్నవి తారీఖులలోను జరుగునట్లు నిర్ణయించుచున్నాను.

(అ. ప్రె.)

పూచో నగరమును జపాను వశపరచుకొనుట

రెండురాష్ట్రములదాడికి అనుకూల కేంద్రము

హాంకోను రక్షించుకొనగలమని చీనాసేనాని ధైర్యం

హాంకో, ఆగస్టు 20:—

జాపాను సేనలు పూచోనగరమును ఆక్రమించిన పిదప సాంషి దక్షిణభాగమునందు చీనా సేనలు వృద్ధిచేయబడుచున్నవి. పూచోకు పడమరను టావింసువ్వాయలను చీనాస్థలములపై జపానువారు ఫిరంగులు ప్రేల్చుచున్నారు.

పూచోను ఆక్రమించుకొన్న జాపాను సేన పడమరను సాంషి రాష్ట్రమునందుగాని దక్షిణమున హోనానురాష్ట్రమునగాని, సులభముగ దాడిచేయవచ్చును. చీనావారు రెండువైపుల రక్షణ యేర్పాటు లధికము చేసుకొనుచున్నారు.

జనరలు చెంచెనుగారు, చీనా రక్షణ సైన్యము నాయకుడు యుద్ధరంగమంతయు చుట్టివచ్చిన పిదప హాంకోపై జాపాను సేన లేవైపు నుండివచ్చినను చీనా సేనలు రక్షించుకొనగలవని తెలిపిరి.

విదేశీయ కుటుంబములు

విదేశీయుల కుటుంబములను హాంకోనుండి ఖాళీచేయవలెనని అనేకసారులు హెచ్చరించినను యింకను 364 విదేశీస్త్రీలును, 80 మంది శిశువులును ఆ నగరమునందు గలరు.

విదేశీయసంఘమువారు వారికొరకై ఆందోళనపడుచున్నారు. విదేశీయులు కొద్దిమంది మాత్రమే అవసరమయిన ఉద్యోగములం దున్నారు.

తియాంట్సినది ఉత్తరతీరమునుండి హాంకు మీదుగ వాంసుచే రాధారి మార్గమున జాపాను సేనలు హాంకోపై దాడిసలుపుటకు క్రొత్త దేశ సన్నాహములు చేయుచున్నారని చీనావారు సిద్ధపడుచున్నారు.

టోకియో, ఆగస్టు 20:—

హోనీనులో ఉత్తరభాగమున యల్లోనదికి దక్షిణమున 100,000 చీనాసేనలు సిద్ధమగుచున్నవని జాపానువార్తలు చెల్పుచున్నది. నదీతీరమున త్వరలో తీవ్రమగు యుద్ధము జరుగును.

హువాంగే, ఆగస్టు 20—

చీనా రక్షణ విధానమునందు ఎచ్చట లోపమున్నదో తెలుసుకొనుటకై స్త్రీలును జపానువారు యీచర్యను చేయుచున్నారు కాని యిప్పటికి విఫలులైరి. పెద్దదాడి సలుపుటకు ముందు జపాను సేను యింకను బాగుగ వృద్ధిచేసుకొనవలెను.

హాంకోదాడి విఫలమగుట

హాంగో, ఆగస్టు 20—

జపాను సేనలు హాంకోరక్షణ సైన్యములను చీలగొట్టుటకు యిన్నిసారులు విఫలమగుటగూర్చి జపానువారు భయపడుచున్నారు. యాంట్సీనదియందు తీవ్రమగుదాడి పక్షము దినములనుండి జరుగనేలేదు.

నదిదక్షిణతీరమున కియుకియాంగసవద్ద జపానువారు నిలిపివేయబడిరి. వారు చేరువనున్న స్థలమునకు 140 మైళ్లు యివతలనే యుండిపోయిరి. ఉత్తరదిక్కున హువంసమే యల్లదు నిలచిపోయిరి. (రూటరు)

శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయి అరెస్టు

తిరువనంతపురం మేజస్ట్రేటు ఉత్తరువు నుల్లంఘించుట

భారతీయ స్వేచ్ఛను నిలువబెట్టుట

త్రివేంద్రం, ఆగస్టు 20: —

త్రివేంద్రంలో యివ్వాళ జరుగనున్న తిరువాంకూరు యువజనసమితి మహాసభకు శ్రీమతి కమలాచేటోపాధ్యాయి అధ్యక్షురాలుగ నెన్నుకొనిరి. కాని ఆమె త్రివేంద్రం డివిజనులో ఆగస్టు 16వ తేదీనుండి 15 రోజులు బహిరంగసభల్లో మాట్లాడరాదని త్రివేంద్రం జిల్లామేజస్ట్రేటు నిషేధపుటుత్తరువు చేసిరి.

శ్రీమతి కమలాదేవిగారు ఆమె నిన్న హెంకోటలో దిగగానే తిరువాంకూరు సంస్థానంలోకి అడుగుపెట్టరాదని ఉత్తరువు నిచ్చిరి. అయినా త్రివేంద్రంకు రైలులో జయులు బేరెను. త్రివేంద్రం స్టేషనులో దిగగానే యువజను లెందరో సన్మానం చేసిరి. అప్పుడే క్విలాను జిల్లాలోకి త్రివేంద్రం జిల్లాలోకి రెండువైపులను అడుగు పెట్టరాదని నిషేధపుటుత్తరువుహడా యీయబడెను. కాని ఆమె అట్లాపోకుండా ఆగలేదు. రైలుస్టేషనులో ఉంటే అరెస్టు చేయలేదు. కారణం అది బ్రిటిషు ప్రదేశమట. రైలుస్టేషను దాటిపోగానే ఆమెను అరెస్టుచేసి ఫస్టుక్లాసు మేజస్ట్రేటు కోర్టుకు తీసుకొని వెళ్లిరి. అక్కడ మేజస్ట్రేటు సెంట్రలు జెయిలుకు పంపెను. 22 వ తేదీని ఫస్టుక్లాసు మేజస్ట్రేటు వద్ద హాజరుపెట్టెదరు.

ఆమెను అరెస్టు చేసినప్పుడు యీ విధంగా ప్రకటనచేసెను.

"నేను విదేశీయురాలను కాను"

నేను విదేశీయురాలనని, తిరువాంకూరు వ్యవహారంలో బైటివారలకు జోక్యం లేదనిన నేను ఒప్పుకోను. నేను భారతదేశస్థురాలను. ఈదేశములో దేశాల బట్టినను పోవుటకు నాకు హక్కున్నది. సంస్థానపాలనము లోకమంతకు కావలసినది. ఈ దేశస్థులందరకు కావలసినది. నన్నిక్కడికి పిలుచుటనుబట్టియే తిరువాంకూరు భాగ్యతాయుర ప్రజాస్వామ్య ప్రభుత్వమునకు లేగ ఉన్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును. అనేక విధాల యీ సంస్థానం బ్రిటిషు ఇండియాకన్న ముందుకు నడుచుచున్నది. ఇచటనుండే సర్వ మతభిన్నులు నాకు నచ్చినది

తిరువాంకూరు భాగ్యతాయుర ప్రభుత్వమునకు నిర్బంధము కాలేదని అధికారులు చెప్పెదరు.

(మిగత 6 పే॥ చూడుడు)

మద్రాసు నగరము ఆంధ్రులది

రికార్డులతో నేనురుజువుచేయగలను

1939 సంవత్సరంలో ఆంధ్రరాష్ట్రం వస్తుంది

శ్రీ కల్లూరి సుబ్బారావుగారి ప్రకటన

అక్టోబరునెలలో జరుగనున్న 20 వ ఆంధ్రమహాసభను జయప్రదముగ జరుపవలెను

శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి ఉపన్యాసము

మద్రాసు, ఆగస్టు 21:—

నిన్నటిదినము సాయంకాలము చెన్నపురి ఆంధ్రమహాసభవారి యాజమాన్యమున 17 గిడ్డంగి వీధిలో బౌద్ధవాఙ్మయబ్రహ్మ శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు 'ఆంధ్రులు- ఆంధ్రత్వము'నుకించి ఉపన్యసించిరి. శ్రీయుతులు కల్లూరు సుబ్బారావు యం. యెల్. ఏ. గారు అధ్యక్షత వహించిరి.

శ్రీయుత కల్లూరు సుబ్బారావుగారు సభను ప్రారంభించుచు ఉపన్యాసకులైన శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు మద్రాసుకు క్రొత్తవారైనను ఆంధ్రలోకమునకు చిరపరిచితులనియు, విజ్ఞానసంపద గలిగినవారే లేమ మనోభావములను ప్రజల మనస్సులకు నాటువిధమున ప్రకటింపగలిగిన వాక్చాతుర్యము గలవారనియు చెప్పిరి.

శ్రీ బలరామకృష్ణయ్యగారు

పిమ్మట శ్రీ బలరామకృష్ణయ్యగారిక్రింది విధమున ఉపన్యసించిరి:—

ఆంధ్రులు- ఆంధ్రరాష్ట్రవాంఛితము

భారతదేశమునందలియు స్వాతంత్ర్య వాంఛ ఒక తుఫానువలె చెలరేగుచున్నది. ఆంధ్రులు ఇంతకాలము స్వాతంత్ర్య సమరమును జరుపుచున్న కాంగ్రెసు నిర్ణయములకు శిరసావహించి రమకు సంబంధించిన సమస్యల పరిష్కరణ విషయమై ఏమాత్రము తలంపక తమ సర్వస్వమును స్వాతంత్ర్యోద్యమమునకు బలిదాన మొసగిరి. ఓడ్రులువలెను, సింధుదేశము వారివలెను పైపను కమిషనువారిసహాయ మపేక్షించి ఆంధ్రులు రాష్ట్రసంపాదన కార్యమునకు ప్రయత్నించలేదు. కాని నేడు ఒకవిధమున సౌమ్యపరిస్థితు లేర్పడుటచేతను, భావిభారత రాజ్యాంగనిర్మాణము విషయమై ఆలోచనలు జరుగుచుండుట చేతను ఆంధ్రులలో రాష్ట్రవాంఛ మరల రేకెత్తినది. దేశమునందలియు స్వాతంత్ర్యవాంఛ చెలరేగుచుండ ఆంధ్రులు రాష్ట్రము కోరుటయందాశ్చర్యపడుటయు లేదు. ఈసందర్భమున ఆంధ్రులలో వ్యాపించియున్న ఉత్సాహము ఉద్రేకము వర్ణనాతీతమై యున్నది. అందులో యువకులయందు విపరీతమగు ఉత్సాహము చెలరేగియున్నది. కాంగ్రెసువారిని గర్కరింపవలయునని కొందరు అభిప్రాయములను ప్రకటించిరి. ఈ సందర్భమున ఆంధ్రులు చూపుచున్న ఉత్సాహము పలువురకు ఆశ్చర్యము కలుగజేయుచున్నది.

కాని ఆంధ్రులు ఆరంభశూరులనియు, కార్యదీక్షగలవారనియు ప్రతీతి గలదు. ఈపర్యాయము ఆంధ్రులు ఉత్సాహము పొందువలె చిల్లారక క్రియారూపముదాల్చి కార్యసాఫల్యమునకు కారణము కాగలదని నమ్ముచున్నాను.

ఆంధ్రమహాసభ ప్రశంస

చెన్నపురి ఆంధ్రమహాసభవారు ఈ రాజధాని నగరమున ఆంధ్రులు ఇష్టాగోష్ఠి గలుపుచుండుటకు ఇట్టి అవకాశములు కలుగజేయుట మిగుల సంతోషకరమగు విషయము. ప్రధానగ్రంథమున్న ఈ సంస్థయొక్క బాధ్యత అధికమైనది. ఇచ్చట రెండున్నరలక్షలమంది ఆంధ్రు లున్నారు. ఆంధ్రరాష్ట్రీయులు ఏనగరమునందుహూడ ఆంధ్రుల జనసంఖ్య ఇంతలేదు. ఈ నగరమున ఆంధ్రుల వ్యక్తిత్వమును స్థాపించుబాధ్యత ఈ సంస్థపై నున్నది.

20 వ ఆంధ్రమహాసభ

అక్టోబరునెల 8, 9 వ తేదులయందు ఆంధ్రమహాసభ వార్షికసమావేశమును మద్రాసులో జరుపుటకు తీర్మానింపబడుట మిగుల సంతోషకరమగు విషయము. ఈ మహాసభకు అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన శ్రీ సర్ రాధాకృష్ణనుగారు అధ్యక్షత వహించుట, ప్రధాన న్యాయమూర్తిగ పనిచేసిన శ్రీ సర్ సుత్తా వెంకటసుబ్బారావుగారు ప్రారంభించుట ఆదృష్టమనియే చెప్పవచ్చును. ఈ మహాసభను జయప్రదముగ నిర్వహించు బాధ్యత సన్మానసంఘముపై నున్నది. ఆంధ్రమహాజనులు తమజిల్లాలనుండి ఇతర రాష్ట్రీయులనుండి వేలకొలదిగా ప్రతినిధులుగ వచ్చి మహాసభ జయప్రదముగ జరగునట్లు తోడ్పడి ఆంధ్రుల పరమప్రయోజనము, ఆంధ్రుల దృష్టిదలను ప్రసంచమునకు ప్రకటించవలె నని హెచ్చరించుచున్నాను."

శ్రీ కల్లూరి సుబ్బారావుగారు

అధ్యక్షులు కల్లూరి సుబ్బారావుగా రిట్లు చెప్పిరి:

అక్టోబరు 8, 9 తేదీలయందు ఆంధ్రమహాసభ వార్షిక సమావేశము చెన్నపురిలో జరుగనున్నది. ఆంధ్రమహాజనులందరు ఈ సమావేశమునకు అధిక సంఖ్యలో వచ్చి సభనుజయప్రదంగ జరుపడం అవసరం. ఈ సందర్భమున సన్మానసంఘమువారికి కొన్ని సూచనలను గావించుచున్నాను. కేవలము సభను జరిపి తీర్మానములు గావించుటతో తృప్తిపొందక, ఆంధ్రుల వ్యక్తిత్వం, పౌరుషం, పరాక్రమం, సైభవం, విజ్ఞానం చెన్నపట్నం వాసం దినాలు నెల్లవలె పొగులాసిన ఏర్పాటుల చేయవలయునని కోరుచున్నాను. ఆంధ్రులలో హరికథలు, పురాణములు చెప్పుటయందును, పదములు పాడుటయందును అద్వితీయమగు పాండిత్యము నేర్పుగలవారు రాష్ట్రమునందున్నారు. వీరినందరను సన్మానసంఘమువారు చెన్నపురికి ఆహ్వానించి ఆంధ్రుల ప్రత్యేక ప్రతిభను ప్రదర్శించవలెను. హరిహరాడి భాగవతుల శాస్త్రీయ నాట్యప్రదర్శనమును జరుపవలెను. ఆంధ్రుల విజ్ఞాన ప్రతిభావిశేషములను ప్రదర్శించుచు ఒక తిరునాళ్లవలె మహోత్సవము జరుపవలెను.

సరిహద్దులు

సరిహద్దులవిషయమై ఒక సభ్యుడు ప్రశ్నించినపుడు ఇది తగాదా విషయము. కాని ఈ సందర్భమున మద్రాసు నగరము విషయమై కొన్ని మాటలు చెప్పక తప్పదు. మద్రాసు నగరము ఆంధ్రులదనుటకు ఏమాత్రము సందేహము లేదు. సమయమువచ్చినప్పుడు నేను రికార్డులలో ఈ విషయమును రుజువుచేసెదను. పత్రికలుగవచ్చిన బ్రిటిష్‌వారికి ఈ నగరమును ఆంధ్రులు ఇచ్చిరి. ఈ పత్రికలు నాపద్దనున్నది. చారిత్రక విషయములుండి నగరమునందు ఆంధ్రులసంఖ్య ఆంధ్రాభిమానము అధికముగనున్నది. కాని నివురుగప్పిన నిప్పువలెనున్న ఆంధ్రత్వమును మనము జ్వలింపచేయుట లేదు. చెన్ననగరములో ప్రజాబాహుళ్యమున నిగూఢమై యున్న ఆంధ్రాభిమానము ప్రజ్వరిల్లజేయవలయుననిన ఇట్టి సభలవల్ల ప్రయోజనం లేదు. ఆంధ్రులకు పెన్నిధియైన సన్నయ్యభట్టు భారతమును పురాణముగ ప్రతిపేటలో చెప్పించవలెను. భావోద్రేకము గలిగించు ప్రాచీన ఆంధ్రజాతీయ గీతములను నవనవీకరణలయందు పాడించవలెను. దేశంగాలు, బాలనాగమ్మ జంగంకథలను చక్కగ చెప్పగలిగినవారిచే చెప్పించిన ఆంధ్రులేకాక ఆరవవారు హూడ మద్రాసు నగరము ఆంధ్రులదని వోటు చేయగలరు. దేశయాత్రలు ప్రజాసామాన్యమును అతిశులభముగ ఆకర్షించును.

కర్ణాటక ఐక్యమండలి

అనంతరమును కర్ణాటక రాష్ట్రమునందు చేర్చుకొనుటకై కర్ణాటక ఐక్యమండలివారు పెక్కుమంది ప్రచారకులను ఈ జిల్లాకు పంపియున్నారు. ఈ ప్రచారకులు కర్ణాటకగీతములను గ్రామగ్రామములందు పాడుచున్నారు. గ్రామస్థులు క్రమముగ కర్ణాటకాభిమానులగుచున్నారు. మరియొక విషయమునందు హూడ కర్ణాటక ఐక్యమండలివారి ఆదర్శమును మనము అనుసరింపవలసి యున్నది. వీరు కర్ణాటకళలయందు ప్రత్యేక ఖ్యాతి గాంచిన వారిని 20 మందిని నెలకొక్కరికి నూరు రూపాయలు జీతమిచ్చి పోషించుచున్నారు. ఈ విధమున జాతీయ విజ్ఞానమును పోషించుటకు ఆంధ్రులు పూనుకొనవలెను.

1939 లో ఆంధ్ర రాష్ట్రము

ప్రస్తుత పరిస్థితులను పట్టిచూడ త్వరలోనే ఆంధ్రరాష్ట్రం వచ్చే సూచనలు కనుపడుచున్నాయి. 1939 సంవత్సరంలోనే ఆంధ్రరాష్ట్రం రాగలదని నేను గట్టిగ చెప్పుచున్నాను. కావున ఆంధ్రులు అలసత్వమును వదలి తమ జాతీయత విజ్ఞానము వికసించుటకు గట్టి ప్రయత్నములు గావింపవలెను.

ఆంధ్రమహాసభ సన్మానసంఘపు కార్యదర్శి తట్టా వెంకట రాఘవాచారిగారు ఉపన్యాసకులకును, అధ్యక్షులకు వందనములు సమర్పించుచు మహాసభ విషయమై అధ్యక్షులు గావించిన సూచనలను ఆచరణయందు దుంపుట సన్మాన సంఘమువారు వ్యయప్రయాసలను సరకు చేయక ఉత్సాహముతో పాటుపడెద రనియు, ఆంధ్ర మహాసభ విషయమై నగరమున ప్రచారము పలుమార్లు జరుపవలెనని సభలలో ఇది వంటి దానము, రకముగ ఇట్టిపనులు జరిపి ఖ్యాతి గాంచిన ఆంధ్రవారు కలవే ఉపన్యాసములు ఇప్పింపబడునని యును, నగరములందని ఆంధ్రులు పదార్థ సంఘమువారి అన్నివిధముల తోడ్పడి మహాసభను జయప్రదముగ జరుపవలయుననియు ఉద్బోధించిరి.

మద్రాసు అసెంబ్లీ

ప్రశ్నోత్తరములు

మదరాసు, ఆగస్టు 21:—

మద్రాసు లెజిస్లేటివు అసెంబ్లీ మొన్న సాయంత్రము 3 గం॥లకు తిరిగి సమావేశమైనపుడు ఈ క్రింది ప్రశ్నోత్తరములు జరిగెను.

రైతులకు ఋణములు

ఆర్. బి. రామకృష్ణరాజుగారి ప్రశ్నకు ప్రధానమంత్రి ఫమాధాన మొసగుచు, రైతులకు ఋణముల నొసగుటకు ప్రత్యేకింపబడిన 50 లక్షలను ఏ పద్ధతులమీద రైతుల కొసగవలెనను విషయమును ప్రభుత్వమువా రింకను ఆలోచించుచుండిరనిరి. ఇకమీద ప్రతివర్షమును గూడ ఇట్టి మొత్తము మీ కార్యమునకు ప్రత్యేకింపబడుచుండును. అందునే, నీ విషయమై బాగుగ ఆలోచించి, సుస్థిరము సిద్ధాంతములను నిర్ణయించుట అవసరమని ప్రభుత్వమువారు భావించుచున్నారని ప్రధానమంత్రి సుడివెను.

దరఖాస్తులపై భూములు

రెవిన్యూమంత్రిగారు, కె. వి. ఆర్. స్వామిగారి ప్రశ్నకు సమాధాన మొసగుచు 5 యకరములకు రక్షుకవ విస్తీర్ణముగల భూమిని దరఖాస్తుమీద మంజూరుచేయుట కిపుడు సబ్డివిజనేటు ఉద్యోగుల కధికారము గలదనిరి. రాష్ట్రమున గల సాగుబాయభు బంజరుభూమి విస్తీర్ణమును తెలిసికొని, దానిని రైతులకు మంజూరుచేసి పూర్తిగ సాగులోనికి తెచ్చుట కొకవిధానము నేర్పరుచుటవిషయమై ప్రభుత్వమువా రాలోచించుచున్నారనియు, ఇందు కవసరమగు లెక్కలు సేకరింపబడుచున్నవనియు చెపిరి.

వయోజన విద్యావ్యాప్తి

విద్యాంగమంత్రిగారు కె. విక్టోరియాగారి ప్రశ్నకు సమాధాన మొసగుచు రాష్ట్రమునగల వయోజనుల విద్యావ్యాప్తికొరకు కొక కార్యక్రమము నేర్పరుచుకొను విషయమై ప్రభుత్వమువా రాలోచించుచుండి రనిరి.

జిల్లా విద్యాసంఘములు

పి. మాధవన్‌గారు, జిల్లా విద్యాసంఘములను రద్దుచేయుటను గురించి ప్రశ్నించిరి. విద్యాంగ మంత్రి సమాధాన మొసగుచు, జిల్లా విద్యాసంఘముల రద్దుచేయు విషయమున ప్రభుత్వమువారింకను నిర్ణయమునకురాలేదనిరి. ప్రభుత్వమువారు 1937 జూన్ 26 తేదీన గావించిన ప్రకటనయందుదహరింపబడినకీర్తిని విద్యావిధానమును సంస్కరించువిషయ మింకను అపులు జరుపలేదనియు, ఆవిషయమై విశ్వవిద్యాలయముల అభిప్రాయముల కొదురు చూచుచున్నారనియు నుడివిరి. మరియొక ప్రశ్నకు సమాధాన మొసగుచు, ఈరాష్ట్రమున వార్ధా విద్యావిధానమును అమలుజరుపు విషయము ఇంకను ప్రభుత్వమువారి ఆలోచనయందే యున్నదనిరి.

మరికొన్ని ప్రశ్నలకు మంత్రిగారు సమాధాన మొసగుచు, జిల్లావిద్యాసంఘములను రద్దుచేయుట అవసరమని ప్రభుత్వమువారు నిశ్చయించుకొనిరనియు, కాని ఎప్పటినుండి రద్దుచేయబడునో చెప్పజాలమనియు నుడివిరి.

ఏనాది, వొడ్డారు ఖైదీలు

వి. వెంకటసుబ్బయ్యగారి ప్రశ్నలకు కారాగారములమంత్రి సమాధానమొసగుచు ప్రస్తుతము కారాగారములలో 174 మంది ఏనాదిఖైదీలు, 153 వొడ్డారులు కలరనిదెలిపిరి. మొత్తముఖైదీలలో ఏనాదిఖైదీల సంఖ్య నూటిలో రెండుమంకులకంటె తక్కువ.

కారాగారములలో ఖద్దరుపరిశ్రమ

కారాగారములమంత్రి కె. వి. ఆర్. స్వామిగారి ప్రశ్నకు సమాధానమొసగుచు నూలువడుకుట, పడకునూలుతో బట్టలునేయుట, జెల్లూరు స్త్రీల కారాగారమున ప్రవేశపెట్టబడెననియు, దాని ఫలితములనుచూచి, ఇతరకారాగారములలోనూడ క్రమక్రమముగా ప్రవేశపెట్టబడునని యు నుడివిరి. కారాగారములలో ఖైదీల కవసరమగు బట్టలనన్నిటిని ఖద్దరులో కారాగారములలో తయారగునటులేదనియు, అట్లు తయారుచేయుట కేర్పాటు లాలస్యవిషయమును ప్రభుత్వమువా రాలోచించుచున్నారనియు నుడివిరి.

ఎన్నికల నిబంధనలు

స్థానిక స్వపరిపాలన మంత్రి డి. రామలింగారెడ్డిగారి ప్రశ్నలకు సమాధాన మొసగుచు, లోకలు బోర్డు ఎన్నికల నిబంధనలలో కొన్ని లోపములు జయుల్పజేనని అంగీకరించి, వానిని సవరించుటకు ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారని తెలిపిరి.

హిందీప్రతికూల ఖయిదీ ఆరోపణలు

హిందీ ప్రతిపాదకులయ్యు ఖైదీలలో నొకరగు పల్లిపాలెం పొన్నుస్వామి అనునతడు, పోలీసు నాయకుడు త్రోవలో లేవని కొట్టినదను ఆరోపణమునుగురించి, బి. భక్తవత్సలనాయుడుగారి ప్రశ్నకు ప్రధానమంత్రి సమాధానమొసగుచు, పోలీసునాయకుడు తమ కొట్టలేదని చెపుచు ఖయిదీ మేజిస్ట్రీటు కోర్టులో విచారణచేసి సమర్థన లభించెను. ఈవిషయమున డిపార్టుమెంటులు విచారణ చేసకు వారు అని అతడు సంగీకరించెను. అందుచే, పోలీసు కమిషనరు విచారణ జరిపించెను. సదరు ఖయిదీని పోలీసు మోటారు "వాన్" లో కారాగారమునకు తీసుకొని వెళ్లుచుండగా పోలీసు కానిస్టేబిలు తనను త్రోసెననియు, పనతల బండికమ్మికి కొట్టుకొనెననియు అతని ఆరోపణ పోలీసుకానిస్టేబులు తాను త్రోయలేదనెను. అతను త్రోసిన విషయము నిజముగాదనియు, మోటారు డ్రైవరు ఆకస్మికముగ బ్రేకువేయవలసివచ్చుటచే లోపలనున్న ఖయిదీ కమ్మిపైబడెననియు, అపుడాతనితల బండికమ్మికి కొట్టుకొనెననియు తెలియవచ్చెను.

మార్టుబ్యాంకుకమిటీ సిఫారసులు

గౌ॥ రెవిన్యూమంత్రిగారు పొన్నుస్వామి పాపాయిగారి ప్రశ్నలకు సమాధాన మొసగుచు, ప్రభుత్వమువారు, రెవిన్యూవిధానమును సంస్కరించునిమయము నాలోచించు మన్నారనియు, మార్టుబాంకుకమిటీనివేదిక నింకను, ఆమోదింపనూలేదు, నిరాకరింపనూలేదనియు తెలిపిరి.

గ్రామోద్యోగులవారసత్వము

రెవిన్యూమంత్రిగారు బి. భక్తవత్సలనాయుడుగారి ప్రశ్నకు సమాధాన మొసగుచు, గ్రామోద్యోగుల వారసత్వపు హక్కుల రద్దుచేయు విషయమై జిల్లాకలెక్టరుల నివేదిక నింకను రాలేదనిరి.

హిందూస్థానీ

మహమ్మదు పొన్నుస్వామి పాపాయిగారి ప్రశ్నకు విద్యాంగమంత్రి సమాధాన మొసగుచు, సెంకడరీపాఠశాలలో బోధింపవలసిన భాషను హిందూస్థానీ అని పేర్కొనవలెననియు, హిందీ అనిగాని, ఉర్దూఅనిగాని పేర్కొనరాదనియు, ప్రభుత్వమువా రిదివరకే ఉత్తరువులు పంపబడెననిరి.

పబ్లికు ప్రాసిక్యూటరుపదవులకు ఎన్నికపద్ధతి

హెచ్. ఎస్. హుస్సేన్‌గారి ప్రశ్నలకు కారాగారములమంత్రి సమాధాన మొసగుచు, పబ్లికు ప్రాసిక్యూటరుపదవులకు న్యాయవర్గము చే సూచింపబడిన నాలుగుపేర్లలో, అర్హుడును సమర్థుడునుఅగు అభ్యర్థిపే రేదైన చేరలేదని అభిప్రాయపడువో, జిల్లామేజిస్ట్రేటులు, అట్టివారి పేరునుగూడ చేర్చిపంపుచు, అందుకు కారణములనుగూడ తెలుపవలెనని ప్రభుత్వమువారు సర్క్యులరులను పంపియున్నారని తెలిపిరి.

మరికొన్ని ప్రశ్నలకు సమాధాన మొసగుచు, ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన "సాసెలు" పద్ధతి వలనను, న్యాయవాదులలో కక్షులు బయలుదేరుచున్నటుల, ప్రభుత్వమువారికి కొంచెము తెలియజేసిరనియు, అయినను గూడ ప్రభుత్వమువారిపద్ధతిని మార్చ నుద్దేశింపలేదనియు నుడివిరి.

ఉదకమండలమునకు పైపందెములపన్ను

సురెయొక్క ప్రశ్నకు రెవిన్యూమంత్రి సమాధాన మొసగుచు, గమీందారుఆస్తిను ఉదకమండలమునకు గూడ వర్తింపచేయువిషయము ప్రభుత్వమువారి ఆలోచనయందున్న దనిరి.

ప్రాథమికపాఠశాలలో పఠనీయవిషయములు

వి. లక్ష్మీదేవిగారి ప్రశ్నకు విద్యాంగమంత్రి సమాధానమొసగుచు, ప్రాథమిక పాఠశాలలలో పఠనీయవిషయప్రణాళికను, సంస్కరించుటకు ప్రయత్నములు జరుగుచున్నవనియు, త్వరలోనే క్రొత్తప్రణాళిక ప్రకటింపబడుననియు నుడివిరి.

మరియొక ప్రశ్నకు సమాధాన మొసగుచు, వాల్తాలో శిక్షణమునకొరకు రాష్ట్రమునుండి ఇంకను, ఉపాధ్యాయు లెవరినీ పంపలేదనిరి. వార్ధాస్కీము క్రింద, బ్రెయినింగుసెంటరులు నేర్పరుచువిషయమును ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారనిరి.

డివిజనలు ఇన్‌స్పెక్టరులు

విద్యాశాఖలో డివిజనలు ఇన్‌స్పెక్టరులపదవుల తొలగించుచూచన యెద్దియు ప్రస్తుతము ప్రభుత్వమువారి ఆలోచనలో లేదని విద్యాంగ మంత్రి సమాధాన మొసగెను.

హిందీ ప్రతికూలఖైదీలు

లాల్జాన్ పాపాయిగారి ప్రశ్నలకు కారాగారములమంత్రి సమాధాన మొసగుచు, హిందీ ప్రతికూలోద్యమ ఖైదీలను కారాగారములలో ఇతర ఖైదీలకంటె హీనముగ జూడబడుచుండిరను ఆరోపణ అసత్యమైనదనియు, ప్రభుత్వమువా రీవిషయమై విచారణ జరిపిరనియు తెలిపిరి.

ప్రజలలో నిరక్షరాస్యత

కె. వి. ఆర్. స్వామిగారి ప్రశ్నకు, విద్యాంగ మంత్రి సమాధాన మొసగుచు, రాష్ట్రమున ప్రజలలో నిరక్షరాస్యతను తొలగించుటకుగాను ప్రభుత్వమువారొక కార్యవిధానము నాలోచించుచుండిరనిరి.

జెయిళ్లలో రేడియోలు

డి. వి. రామస్వామిగారి ప్రశ్నలకు కారాగారములమంత్రి సమాధానమొసగుచు ప్రస్తుతము నాలుగు సెంట్రలు జెయిళ్లలో, రేడియోసెట్లు నెలకొల్పబడెననియు, ఖర్మాత్ము లెవరైన పుచితముగ నిచ్చుచో ఇతరజెయిళ్లలోగూడ ప్రతిష్ఠింపబడుననియు నుడివిరి.

పార్లమెంటరీ కార్యదర్శులు

లాల్జాన్ పాపాయిగారి ప్రశ్నకు, ప్రధానమంత్రి సమాధానమొసగుచు కరంతుగారు పార్లమెంటరీ కార్యదర్శిపదవి కొసగిన రాజీనామాలేఖను ప్రచురించుట సదాచారము గాదనియు, అందుచే ప్రకటింపమనియు నుడివిరి. పార్లమెంటరీ కార్యదర్శులు, ప్రభుత్వవ్యవహారములు నిర్వహించుటలో మంత్రులకు కన్నిచిత్రములను సహాయమొనర్చుచుందు రనియు, వారిచిత్రములను హక్కులను శాసనరూపమున నిర్వహించుటకు, పార్లమెంటరీ కార్యదర్శులే అంగీకరింతురని తోచదనియు నుడివిరి.

చక్కెరధరతగ్గించవలెను

ఎక్కువచెఱకు కుపయోగించవలెను

చక్కెరమిల్లులకు సం. రా. ప్రధాని హెచ్చరిక

మద్రాసు బొంబాయిలలోగూడా త్వరలో లైసెన్సుపద్ధతి?

లక్నో, ఆగస్టు 20:—

బీహారు సంయుక్తరాష్ట్రములకు చెందిన ఇండియన్ షుగర్ మిల్లు అసోసియేషనుయొక్క ఆరవవార్షిక సమావేశంలో సంయుక్తరాష్ట్ర ప్రధానిగా రుపన్యాసంచేస్తూ తెలిపిన ముఖ్యవిషయా లేవంటె:—

(1) "చక్కెరమిల్లులు అత్యధికమైన లాభాశతో చక్కెరధరను హెచ్చిస్తున్నయి. ఇందువల్ల చక్కెర కొనేవారిసంఖ్య తగ్గిపోయి చివరకు నష్టమే కలుగుతుంది. కాబట్టి ధరను తగ్గించటం ఇప్పు డత్యవసరం. గతవర్షం పరిస్థితులు వేరు: అప్పుడు చక్కెరమిల్లులు తమలో తాము పోటీపడి విపరీతంగా ధరలు తగ్గించెను. సంయుక్తరాష్ట్ర బీహారు కాంగ్రెసు ప్రభుత్వాలు కలిసి తీసుకున్న చర్యవల్ల ఆ పోటీగండం తప్పింది. ఇప్పుడు ధర మరీ హెచ్చింది. ధర తగ్గించటం అత్యవసరమైనది. చక్కెరమిల్లులు తమంతట ధర తగ్గించకపోతే, ప్రభుత్వంవారు శాసనమూలకంగా ఆ పని చెయ్యవలసి వస్తుంది. వస్తుకవిషయంలో ప్రభుత్వంవారు జోక్యం తీసుకోరాదనే న్యాయానికి ఒక హద్దున్నది.

(2) చెఱుకుకు ప్రభుత్వంవారు నిర్ణయించిన ధర న్యాయమైనది. అది రైతుకు ముట్టకుండా చక్కెరమిల్లులు లోలోపల ప్రయత్నాలు చెయ్యరాదు.

(3) ప్రతి చక్కెర ఫ్యాక్టరీ తన చుట్టుప్రక్కలనున్న ప్రదేశంలో ఉన్న రైతులదగ్గరనే చెఱుకుకొనాలి అనే జోనింపపద్ధతి, చక్కెర నియామకసంస్థయైన చక్కెర సిండికేట్ నియామకము, ఆల్కహాలు, బెల్లము, బెల్లపుఖారం ఓటీ తయారువిషయమున సలహాయివ్వడానికి నిపుణుల కమిటీలనియామకం, ప్రభుత్వంవారు చేసిన ఈ పనులమూలంగా చక్కెరపరిశ్రమ వృద్ధి పొందటానికి మంచి అవకాశం కలిగింది.

(4) సంయుక్తరాష్ట్రంలో పండేచెఱుకులో ఆరవవంతు మాత్రమే, సంయుక్తరాష్ట్రంలోని చక్కెరమిల్లు లుపయోగించు గలగుతున్నయి. మిగత 5 వంతులుగూడా వాడటానికి రీతిన ఏర్పాట్లు చక్కెరమిల్లులు చెయ్యాలి.

(5) సుంకములబోర్డుయొక్కనివేదిక చక్కెర మిల్లుల కనుకూలంగా ఉండునని ఆశిస్తున్నాను.

(6) చక్కెరమిల్లులు సంయుక్తరాష్ట్రంలోనే ఎక్కువ అవటంవల్ల, అసోసియేషనుయొక్క కార్యాలయమును, సంయుక్తరాష్ట్రంలోని లక్నోకు మార్చటంమంచిది."

కాంగ్రెసుప్రభుత్వం రమణీయ పరిచేస్తుందనే ధైర్యం తమకున్నదని డి. పి. ఖైతాన్‌గారు ప్రసంగించారు.

1943 లో జరిగిన అంతర్జాతీయ చక్కెర నిపుణులసమావేశం, ఇండియాలో జరిపేటట్లు ఆహ్వానం పంపడానికి తీర్మానమైనది.

హాజీ అబ్దుల్లా హరూన్‌గారికి అధ్యక్షపదవి

హాజీ అబ్దుల్లా హరూన్‌గారిని పై సంస్థకానికి అసోసియేషను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

మద్రాసు బొంబాయి ప్రభుత్వములు కలిసే సూచన

మద్రాసు బొంబాయి ప్రభుత్వాలుహూడా సంయుక్త బీహారు రాష్ట్రాలవలె తమ రాష్ట్రాలలోగూడా, చక్కెరమిల్లులకు లైసెన్సుపద్ధతి మొదలుపెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇవ్వాళ చర్చసమయమున లాల్చందుగారు చెప్పటంవల్ల తెలిసింది. (అ. ప్రె. స్పె.)

పోస్టు ఆఫీసరు అంగీకరించనివిషయము వాస్తవమేననియు, టెండరు మొత్తము హెచ్చయినను ఇతరకారణములచే, ఆంగ్లేయవర్తకుని టెండరు అంగీకరింపబడెననియు తెలిపిరి.

జెయిళ్లలో రేడియోలు

డి. వి. రామస్వామిగారి ప్రశ్నలకు కారాగారములమంత్రి సమాధానమొసగుచు ప్రస్తుతము నాలుగు సెంట్రలు జెయిళ్లలో, రేడియోసెట్లు నెలకొల్పబడెననియు, ఖర్మాత్ము లెవరైన పుచితముగ నిచ్చుచో ఇతరజెయిళ్లలోగూడ ప్రతిష్ఠింపబడుననియు నుడివిరి.

పార్లమెంటరీ కార్యదర్శులు

లాల్జాన్ పాపాయిగారి ప్రశ్నకు, ప్రధానమంత్రి సమాధానమొసగుచు కరంతుగారు పార్లమెంటరీ కార్యదర్శిపదవి కొసగిన రాజీనామాలేఖను ప్రచురించుట సదాచారము గాదనియు, అందుచే ప్రకటింపమనియు నుడివిరి. పార్లమెంటరీ కార్యదర్శులు, ప్రభుత్వవ్యవహారముల నిర్వహించుటలో మంత్రులకు కన్నిచిత్రములను సహాయమొనర్చుచుందు రనియు, వారిచిత్రములను హక్కులను శాసనరూపమున నిర్వహించుటకు, పార్లమెంటరీ కార్యదర్శులే అంగీకరింతురని తోచదనియు నుడివిరి.

"రాష్ట్రీయస్వాతంత్ర్యం వేరుకే"

"స్వరాజ్య మింకను దూరముగనే ఉన్నది"

హిందూ విశ్వవిద్యాలయ విద్యార్థులకు గౌ॥ సంపూర్ణానందు ప్రబోధము

బెనారెస్, ఆగస్టు 2 :—

సంయుక్తరాష్ట్ర విద్యాశాఖామాత్యులు గౌ॥ సంపూర్ణానందగారు రిక్కడికి నిన్న వచ్చిరి. స్టేషను వద్ద కొప్పస్వాగత మీయబడెను. ఇక్కడ మూడురోజు లుండి అలహాబాదుపోయి అక్కడనుంచి బొంబాయిలో రాష్ట్రీయవిద్యార్థిసమాజ్య ప్రారంభించుటకు పోయెదరు.

ఇక్కడ యివ్వాళ సాయంత్రం హిందూ విశ్వవిద్యాలయ విద్యార్థులయెదుటనుపన్యసించిరి. పై సుహృన్నులరు పండిత మాళవ్యాగారు స్వాగత మొసంగిరి.

మంత్రి ఉపన్యసించుచు నిటు చెప్పిరి:—

రాష్ట్రీయ స్వాతంత్ర్యంతో రూపాయిలో 12-వ పాలో, 14-వపాలో స్వరాజ్యం వచ్చిందని అనుకొనేవా రున్నారు. కాని అసంతా వట్టి భ్రమ. రాష్ట్రీయస్వాతంత్ర్యం వేరుకుమాత్రమే. స్వాతంత్ర్యం వచ్చిందాకా సంరంభం చేయవలసివుంటుంది. స్వరాజ్యం చాలా దూరాన ఉన్నది.

మాళవ్యాజీ మహావిశ్వవిద్యాలయంలో నున్న విద్యార్థులు దేశమునకు సంబంధించిన సమస్యలను తెలుసుకొనుచు, విదేశపరిస్థితులుహూడా తెలుసుకొనుచుండవలెనని ఉద్బోధించిరి.

హిందీప్రబోధము

నిన్నసాయంత్రం నాగరీప్రచారిణీసభ సన్మాన పత్రమునకు గౌ॥ సంపూర్ణానందుగారు జవాబు చెప్పుచు యిట్లనిరి:

"హిందీ ఉత్తరదేశములోని రాష్ట్రీయుల మాతృభాషయే కాదు. భారతదేశమున కంతకును కావలసినభాష. అదే బెంగాలులో, గుజరాతులో ఉన్నవారికేకాకుండా దక్షిణదేశంలో ఉన్నవారు హూడా నేర్చుకొనేటంత సులభంగా ఉండవలె. అందుకు హిందీభాషలో యెక్కువగా సంస్కృతంమాటలు వాడటం ముఖ్యం" అనిరి.

సంస్కృతవిద్యార్థులు నిన్నసాయంత్రం మంత్రిగారికి స్వాగత మొసంగిరి. (అ. ప్రె.)

బెంగాలు - బీహారు వివాదం

ఉభయ ప్రతినిధుల వాక

వర్ధా, ఆగస్టు 20:—

బీహారు రాష్ట్రమునకున్న బెంగాలీలకు రాష్ట్ర వాస్తవ్యనిబంధనలలోను, ఉద్యోగములలోను ఉండే వివాదాను పరిష్కరించుటకు వర్కింగు కమిటీవారు బాబు రాజేంద్రప్రసాదుగారిని నియమించిరి. వా రిక్కడికి రేపుపచ్చి విచారణ చేసెదరు.

బీహారు కాంగ్రెసు నాయకుడు శ్రీ మధుర ప్రసాదు, మహమ్మదు యూనసుగారు యివ్వాళ సాయంత్రం వచ్చిరి. బీహారులో ఉన్న బెంగాలు సంఘ పక్షమున శ్రీ పి. ఆర్. దాసు బారిస్టరు యస్. యన్. దత్తా, రాయిబహదూరు అమరనాథ చటర్జీ, సతీశచంద్రహెమ్నా, జగదీశచంద్ర హెమ్నాగారలతో కలకత్తా మెయిలులో వచ్చిరి. బీహారు ప్రభుత్వప్రతినిధి శ్రీవర్మ మంత్రి సెక్రటరీ కృష్ణవల్లభసహాయి రేపుదయం వచ్చెదరు.

(అ. ప్రె.)

"ఓమండలి"

ఆశ్రమవాసులపై క్రి. ప్రొ. కో 107 సెక్షన్ నోటీసు.

కరాచీ, ఆగస్టు 2 :—

ఓంమండలి వ్యవహారాల్లో అనుకోకుండా మార్పువచ్చింది. ఆశ్రమంలో ఉంటూ తొమ్మిదిమంది మీద హైదరాబాదు (సింధు) జిల్లామేజస్ట్రేటు క్రిమినలు ప్రొసీజరు కోడ్లు 107 సెక్షన్ క్రింద శాంతిభంగం కాకుండా ప్రవర్తించుటకు పూచీ పుచ్చుకొనేటట్లు ఉత్తరువుచేసిరి. పికెటింగు ఆగిపోయినది. ఆ నాయకులమీద కూడా యి

ఆంధ్రదేశవార్తలు

తెనాలి

మునిసిపల్ సంఘపు అవసరసమావేశము

(స్వకీయ విలేఖరి)

తెనాలి, ఆగస్టు 19:—

తెనాలి మునిసిపల్ అత్యవసరసమావేశము 18-8-38 వ తేదీ ఉదయం 8 గంటలకు మునిసిపల్ కార్యాలయమున శ్రీయుత రావి సత్యనారాయణ బి. ఎ. గారి అధ్యక్షతను జరిగి తెనాలిపట్టణములోని ఆరోగ్యాభివృద్ధి నిమిత్తం లోగడజేసిన తీర్మానాన్నుసారం గవర్నమెంటు వారి ఆర్డరుప్రకారం (1) శానిటరీ ఇనస్పెక్టరు (2) లేడీడాక్టరు (3) లేడీజవాను మొదలగువారిని యేర్పాటుజేయుచు తీర్మానించిరి.

తెనాలిలో శవములు కోయుస్థానము

తెనాలి జనరల్ హాస్పిటలునకు వచ్చు మురిగిన శవములవలన సమీపమందున్న గృహములవారు నివసించుట దుర్ఘటముగా నున్నందున, సదరు శవములు కోయుస్థానమును అతిత్వరితముగా అచ్చటనుండి తొలగించగలందులకు ప్రభుత్వము వారిని కోరుచు తీర్మానించిరి.

గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సమావేశము

గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గ సమావేశము ఈనెల 24-వ తేదీన ఉదయం 8½ గంటలకు తెనాలి జిల్లా కాంగ్రెసు కార్యాలయమున జరుగుననియు సభ్యులందరు తప్పక విచ్చేయవలెననియు రానున్న జిల్లాబోర్డు ఎన్నికల విషయమై తగినయేర్పాట్లు చేయబడుననియు యింకా యితరవిషయములు చర్చింపబడుననియు సదరు ప్రధాన కార్యదర్శిగారను పుషంబాక శ్రీరాములుగారు తెలియజేయుచున్నారు.

గుంటూరు జిల్లా సివిక్ బోర్డు సమావేశము

గుంటూరు జిల్లా సివిక్ బోర్డు ఈనెల 24-వ తేదీన సాయంకాలం 4 గంటలకు తెనాలిలో జిల్లా కాంగ్రెసు కార్యాలయమునందు సమావేశమగుననియు రానున్న జిల్లాబోర్డు ఎన్నికలవిషయమై తగినకార్యక్రమము నిర్ణయింపబడుననియు బోర్డుసభ్యులు తప్పకరావలెనని జిల్లాకాంగ్రెసు ప్రధానకార్యదర్శి తెలియజేయుచున్నారు.

శ్రీకాకుళం

జిల్లాకలెక్టరు రాక

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళం, ఆగస్టు 18:—

విశాఖపట్నంజిల్లా కలెక్టరు శ్రీ ఎ. డి. క్రాంబే ఐ. సి. యస్. గారు 15 తేదీనుండి యీ యూరను మకాముచేసియున్నారు. వీరు శ్రీకాకుళం సబ్‌కలెక్టరువారియాఫీసు మ్యునిసిపల్ ఆఫీసులను తనిఖీచేయు నిమిత్తము వచ్చినారు.

శ్రీకాకుళపట్టణ ముఖ్యవీధులను తనిఖీచేసిరి. వీరు చూచినంతవరకు పరిశుభ్రముగానున్నవి. ఉదయము సాయంత్రము దండిపంపబడినవి. పోలీసువారు జంక్షన్లవద్ద టీటుపోలీసుల నేర్పాటుచేసి సక్రమముగా బండ్లు మోటార్లు, సైకిళ్ళుపోవుటకు కట్టుదిట్టముల నేర్పరచిరి. ఇట్లే సంవత్సరము పొడుగునను దేశపు బాసుండునని ప్రజల యభిప్రాయము.

దూళి, కలివరం రైతుల మొర

ఈమధ్యను దూళి, కలివరం రైతులు పి.డబ్ల్యు. వారితోను చుటుకలెక్టరువారితోను తమ కాలువవిషయమై మొఱపెట్టుకొనిరి. ఇపుడు యీపట్నములో క్యాంపుచేసియున్న జిల్లాకలెక్టరువారికి వారికరపున స్థానికన్యాయవాది శ్రీయుత జంధ్యాల శివరామశాస్త్రి బి. ఎగారు దూళి, కలివరము రైతులకష్టములగూర్చియు, కాలువయొక్క చరిత్రనుగూర్చియు విశదముగా చెప్పిరి.

యీ సంవత్సరం 1600 ఎకరములలో పుభాలు (ఊబ్చులు) జరుగవలసినది నిలచిపోయెను. ఈవిషయము చుటుకలెక్టరువారితో రైతులు చెప్పుకొనగా, 12 తేదీని నీరు వదలెదమని చెప్పి దానిప్రకారము నీరునదలుటలో మీదుగానున్న చురదగెడ్డ మూయనందున యీ 1600 ఎకరములకు నీరు రాలేదుఅని జిల్లాకలెక్టరువారికి నచ్చజెప్పిరి. వారు ఆర్థలమునకుపచ్చి స్వయముగా చూచినపిమ్మట ఉత్తరువు ఇప్పించవలసినదని కోరగా చుటుకలెక్టరుగారు 21 తేదీ ఆదివారంనాడు ఆర్థలమును చూచెదమనిరి.

వాడాడ దేశగెడ్డనుగూర్చి రైతుల మొర

పైరైతుల మొఱను శ్రీబొంతా అప్పారావు పంతులుగారు జిల్లాకలెక్టరువారితో మాట్లాడిరి. ప్రస్తుత మనుభవములో నున్నట్లుగానే యుండవలయుననియు యేదైనమార్పుచేస్తే రైతులకు నష్టమనిరి.

బహుధాన్య సంవత్సరములో కరువు

గత 60 సం॥లక్రిందటవున్నిన బహుధాన్యసంవత్సరములో బహుఅధికగా ఎక్కువధాన్యము, పండిన సంవత్సరము పార్థవనామ మన్యోన్యముగాని ఈ సంవత్సరము ఆపార్థవనామ మేమాత్రము ఉగవక పట్లుగా వర్షములో వేసవిపిండుచు ఎండలు, వాహాలకే నీరు దొరకకుండుట, పూర్తిగా పరిశుద్ధపులు పెట్టులలో లేకపోవుట, నాధాన్యములలో ఊడ్చినని మలమలమాడుట సంభవించుచున్నది. కరువుగలుగునని ప్రజలు భీతిల్లుచున్నారు.

నిజాంపట్టణం

పంచాయతీకోర్టు బైఎలక్షను

(స్వకీయవిలేఖరి)

నిజాంపట్నం, ఆగస్టు 18:—

ఈ పట్టణ పంచాయతీ కోర్టునందు ఖాళీపడిన నొక సభ్యత్వమునకు, శ్రీ కె. పోతరాజుగారు బోటీలేకుండ ఎన్నుకొనబడిరి.

అంతర్జాతీయ సమస్యా సమావేశము

శ్రీ ఆలపాటి నరసింహారావుగారి అధ్యక్షతన నొకసమావేశముజరిపి అందు శ్రీ పి. గోపాలరావు, టి. శ్రీరామమూర్తి, యస్. సీతారామయ్యగార్లు అంతర్జాతీయ వ్యవహారములగూర్చి ఉపన్యసించిరి.

కాలమానము

గత నాలుగుదినములనుండి సూర్యరశ్మిలేకుండ కారుమబ్బులేచి, రాత్రి చక్కగ వర్షించుటచే, మాపట్టణ కర్షకులు మిక్కిలిసంతసించుచున్నారు.

గుడివాడ

(స్వకీయ విలేఖరి)

ఆంధ్ర ఆయుర్వేద మహాసమ్మేళనము

గుడివాడ, ఆగస్టు 17:—

రాబోవు డిసెంబరు నెలలో యిచ్చట జరుగనున్న 17 వ ఆంధ్రరాష్ట్రీయ ఆయుర్వేద మహాసమ్మేళనమునకు ఆహ్వానసంఘము నేర్పాటు జేయుటకుగాను, గుడివాడ తాలూకాలోని ఆయుర్వేద వైద్యుల సభ మొన్నటిదినము స్థానిక అహింసా సంప్రదాయ భవనములందు తెన్నేరు వాస్తవ్యులగు శ్రీ డాక్టరు బి. వెంకటసుబ్బారావు బి. ఏ యల్. ఎ. యం. గారి అధ్యక్షతను సమావేశ మయ్యెను. సభవారిచే ఆహ్వానసంఘాధ్యక్షులుగ నుండవలసినదిగ శ్రీ రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహదూర్ చిల్లపల్లి జమీందారుగారిని కోరుటకు తీర్మానించబడెను. వారంగీకరించని పక్షమున వారి స్థానే శ్రీ సుక్తాల జమీందారుగారి పేరు సూచింపబడెను. శ్రీయుతులు భోగరాజు పట్టాభిసీతారామయ్య, తుమ్మల సీతారామప్రబ్రహ్మం దొరై, బి. ఏ. బి. యల్. సుమ్మలపల్లి గోపాలకృష్ణమూర్తి పంతులు, అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య, ఉపద్రష్ట వేంకటశాస్త్రి, కొజ లక్ష్మీనారాయణ, ఆలపాటి కుటుంబరావు, కొల్లి కోటయ్యవర్మ, లక్కరాజు గోకర్ణేశ్వరరావు గార్లను ఉపాధ్యక్షులుగ నెన్నుకొనిరి. మహాసమ్మేళన ప్రధాన కార్యదర్శిగ ఆయుర్వేదాచార్య ముక్కామల వేంకటశాస్త్రిగారు, సహాయ కార్యదర్శులుగ శ్రీయుతులు చాగంటి వీరరుద్రబ్రహ్మణ్య అయ్యవారు, కొమరవోలు లక్ష్మీనరసింహారావు, గుడిపూడి నరసింహాచార్యులుగార్లు ఎన్నుకొనబడిరి. ప్రదర్శనసమితి అధ్యక్షులుగ డాక్టరు బి. వి. సుబ్బారావుగారిని, కార్యదర్శిగ పిల్లలమర్రి సత్యనారాయణగారిని, సహాయ కార్యదర్శులుగ చక్రవర్తుల నరసింహాచార్యులు, గొరిపర్తి భవశాస్త్రిగార్లను, సమితి సభ్యులుగ తాడికొండ రామకృష్ణారావు సప్త, బుర్రా రామశేషయ్య, ఏలూరు రామగోపాలరావు, ఉడతా చంద్రశేఖరరావుగార్లను నెన్నుకొనిరి. పరిషదధ్యక్షులుగ శ్రీమాన్ డి. నారాయణాచార్యులు, కార్యదర్శిగ గోవిందవఝల వేంకటరామశర్మగారలును. సమితి సభ్యులుగ నోరి వెంకటేశ్వర్లు, హరి కార్యనారాయణగారలు ఎన్నుకొనబడిరి. ఆపదరమసుచో మరికొందరిని నియమించుటకు అధ్యక్షునకు అధికారమొసంగబడెను. ఆహ్వాన సంఘమువారి కార్యస్థానము గుడివాడలోని శ్రీ గౌరీ ఆయుర్వేద నిలయము లో వుంచుటకు సభవారు నిశ్చయించిరి.

పొలములో చచ్చిపడియుండెను

రామనపూడి గ్రామకాపురస్తుడగు సుమారు నలువదేండ్ల ప్రాయము గలిగి యాదవసంఘమునకు చెందిన మనిషుకు గంగయ్య అనునాతనిశవము నిన్నటి దినము స్థానికప్రభుత్వ చికిత్సాలయమునకు శవపరీక్షార్థము తీసుకొనిరాబడెను ఈతడు నిన్న సాయంకాలము ఇల్లువెడలి ఉండెననియు మరసటివుదయము రామనపూడి, ఎడుకపాడు గ్రామములమధ్య ఒకపొలములో చచ్చిపడియుండెననియు దెలియుచున్నది.

ఉపాధ్యాయునిపై కేసుకొట్టివేయబడుట

కైకలూరు సబు మేజస్ట్రేటుకోర్టునుండి గుడివాడ మాధవక్లాసు మేజస్ట్రేటు కోర్టుకు పంపబడిన క్రిమినలు కేసులో మేజస్ట్రేటు శ్రీయుత పర్వతం లక్ష్మీనారాయణపంతులుగారు నిన్నటి దినం తీర్పుజెప్పిరి. కైకలూరు బోర్డుహైస్కూలు మాస్టరు శ్రీ ఎన్నెని గోపాలకృష్ణయ్యచౌదరి బి. ఎ. బి. ఇ. డి. గారు ఆస్కూలువిద్యార్థి సి. హెచ్. నాగేశ్వరశర్మకు కొట్టెనను నేరమునకై ఐ. పి. సి. 323 శెక్షను ననుసరించి విచారింపబడిరి. ఇనిపరలో విద్యార్థి మాస్టరుకు వ్యతిరేకముగ సాక్ష్యమొసగెనుకక్ష యుంచుకొని కొట్టెనని చార్జిలో నుదాహరింపబడెను. డిఫెన్సులో విద్యార్థిని కొట్టియుండలేదనియు, క్లాసులో డిసిప్లిను నిమిత్తము బల్లపైనిలువబెట్ట బడెననియు వాదింపబడెను. ఇరుపక్షములవారి సాక్ష్యమును వాదమును పరిశీలించి చార్జిని కొట్టివైచి సబు మేజస్ట్రేటు తీర్పువ్రాయ గాంచెను.

స్కూలు అటెండరు శిక్షింపబడుట

ఆ స్కూలు అటెండరు గంగం ఆంజనేయులుగారు, స్కూలువిద్యార్థి తాడికొండ సుబ్బారావును సంతలో కొట్టెనని చార్జిచేయబడెను. ముద్దాయి నేరమొనర్చెనని నమ్మి, మేజస్ట్రేటుగారు ముద్దాయికి రూ 5-0-0 లు జరిమానా విధించిరి. జరిమానా చెల్లింపనిచో ఒక వారంరోజులు ఖయిదు ననుభవింపవలెనని హుకుం విధింపబడెను.

చీరాల

అతివృష్టి

(స్వకీయవిలేఖరి)

చీరాల, ఆగస్టు 19:—

మొన్నరాత్రి నిన్నసాయంకాలము యిచ్చట వర్షం అమితముగా కురిసినది. చుట్టుపట్లనున్న పల్లపు భూములు కుంటలన్నియు వర్షపునీటితో నిండిపోయినవి. యీవర్షములు ఇప్పుడు వేయుచున్న పొగాకు నారులకు ఉపయోగమని తలపబడుచున్నది.

పొగనారునాట్లు

ఈవూరి పొగాకు కంపెనీవారు ప్రతిసంవత్సరం షుమారు 120 ఎకరములు పొగాకు నారు మళ్లువేసేవారు కాని ఈసంవత్సరం వారు 20 ఎకరములుమాత్రమే వేసినట్లు తెలియుచున్నది. దీని కారణము గత ఫిబ్రవరిలో జరిగిన కార్మికుల సమ్మెల భయమని కొందరు తలంచుచున్నారు.

ఈసంవత్సరం చీరాల, పేరాలగ్రామాలలోను ఊరిబయటను తోపుల్లోను ఇండ్ల దొడ్లల్లోను యిక్కడ అక్కడ అను విచక్షణలేక ప్రతిచోట పొగాకునారుమళ్లు వేసినారు. ఎక్కడా అదుసు పెట్టస్థలములేదు. నారుమళ్లలో చాలాలాభము రాగలదను ఆశతో ప్రతివారు ప్రతి చోట విశేషముగా నారుమళ్లు వేసినారు. యీ నారుమళ్లవల్ల కూలీజనులు చిక్కుట కష్టముగా యున్నది. కూలి గిరాకిగా యున్నది.

సత్తెనపల్లి

ఫారెస్టుప్రాంతాల్లో ప్రచారము

సత్తెనపల్లి, ఆగస్టు 18:—

సత్తెనపల్లి తాలూకా కాంగ్రెసు సంఘముయొక్కయు, సత్తెనపల్లి తాలూకా రైతుసంఘముయొక్కయు యాజమాన్యమున అడవి ప్రాంతాలలో ఫారెస్టుబాధలను గురించియు, ఆంధ్రరాష్ట్రమును గురించియు, ఫెడరేషనును గురించియు, కాంగ్రెసు మంత్రివర్గము గావించిన పేర్లను గురించియు, ప్రచారము గావించుటకు శ్రీ బావిశెట్టిగోపాలకృష్ణయ్య, దాసుచర్ల వీరరాఘవయ్య, పాటిబండ్ల గిరిరావు, సూదల వీరభద్రరావు, కొండపిటివెంకయ్య, దాట్ల సదవరాజు కొర్లకుంట వెంకట్రావు,ఉప్పలపాటి రామయ్య, యం. వి. నరసింహారావుగార్లు ప్రచారదళముగా బయలుదేరనున్నారు. 19 వ తేదీ రాత్రి పెదపాలెంలో బయలుదేరి నీపేశ్వరపాలెం, కొత్తపల్లి, చింతపల్లి, చెర్వుకొమ్ముపాలెం. చింతపల్లి, పుట్టగూడెం, చిల్లకల్లు, తాడేపాయి, మాదిపాడు, కుంటిమద్ది, కొప్పూరు, చిట్యాల, వెంకటాయపాలెం, నిండుజర్ల, పోడ్లేమ, ఉసంతవరం, ఉయ్యాలవాడ, తాళ్లూరు మొదలుగ్రామములు 23 వ తేదీ రాత్రికరకు సంచారముచేయుటకును, బహిరంగసభలు జరుపుటకును నిశ్చయించిరి. (స్వ. వి.)

రాజోలు

పంచాయతీ కోర్టు ఎన్నికరద్దు

(స్వకీయవిలేఖరి)

రాజోలు, ఆగస్టు 17:—

ది 15-8-38 సం॥ తేదీని జరుపబడిన పంచాయితీకోర్టు అధ్యక్షుని ఎన్నిక అక్రమమనియు, మెంబర్ల యెలక్షను పగలు 12 గంటలకున్నూ, అధ్యక్షుని యెన్నిక 2 గంటలకున్నూ జర్పుటకు ఆడర్లు వచ్చి, రాజోలు తహశీల్దారువారు జమా బందీలో వుండుటచేతనో, మరే కారణము చేతనో హాజరయి మెంబర్ల యెన్నిక జర్పుటలేదనిన్ని, అందుచేతను తాను (పూర్వపు అధ్యక్షుడు) మెంబరుగా రాజాలకపోతినన్ని వచ్చినచో తానే అధ్యక్షులుగా యేకగ్రీవముగా యెన్నుకోబడి యుండుననిన్ని అప్పటి అధ్యక్షుడు యెన్నిక సమావేశంలో పాల్గొనిన యిద్దరి మెంబర్ల యెన్నిక "గెజటు" అగుట కాబట్టలేదనిన్ని మొదలగు సంగతులతో శ్రీ ఖరతీగడ వెంకట్రామయ్యగారు కలెక్టరుకు పిటీషను దాఖలు చేయుచూ, సదరు 15-6-38 వ తేదీని జరుపబడిన అధ్యక్షుని యెన్నిక రద్దుచేయించుమని కోరెనందున గత నెల 20 వ తేదీ ఆ ప్రాంతమందు రద్దు చేయుచూ ఆర్డర్లు వచ్చినట్లు తెలియుచున్నది. అందువల్లను అప్పటినుండిన్నీ కోర్టు చర్చలు నిలుపుచేయబడినందున చాలయిబ్బందిగా యున్నది.

తిరుపతి

దొంగతనముగ తయారుచేయబడిన ఉప్పుమూటలు

(స్వకీయవిలేఖరి)

తిరుపతి, ఆగస్టు 16:—

రెండురోజుల క్రిందట 28½ మూటల ఉప్పు తిరుపతి ఆబ్కారీ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సి. ఆర్. జనార్దనసింగారు తిరుపతి బజారులో, దొంగతనముగ తయారుచేయబడి అమ్మకమునకు తేబడినవని సంజేహించి, పట్టుకొని తిరుపతి పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు వశం పప్పగించిరి. ఉప్పు రేవు నుండి నాలుగు రెండెడ్లబండ్లలో తిరుపతికి వారే తెచ్చి తిరుపతి బజారులో అమ్మకమునకు తేబడినట్లున్నూ అప్పట్లో పట్టుకొనబడినట్లున్నూ తిరుపతి పోలీసువారు ఎద్దులు బండ్లు విడ్చినున్నూ స్వాధీనపరచుకొన్నట్లున్నూ బండ్లు తోలుకొని వచ్చిన వారలపట్ల జామీను పుచ్చుకొని, వారలను వదలిపెట్టినట్లున్నూ తెలియవచ్చినది. తిరుపతి పోలీసువారు ఈ కేసులను ఆబ్కారీ డిపార్టుమెంటువారికి విచారణ నిమిత్తము పంపియున్నారు.

కాంగ్రెసు ప్రచారము

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీయుత యం. భక్తవత్సలంగారు లియోనాడు కాంగ్రెసు నాయకులు శ్రీయుత మైలం రత్నప్రభాపతి మొదలియారు, చెంగల్పట్టు జిల్లాబోర్డు ఉపాధ్యక్షులు శ్రీ అళగేశకోగారు, తిరుమలకొండకు యాత్రగా విచ్చేసియుండి గడచినవారమున తిరుపతినగరమున తిరుపతినగర కాంగ్రెసు యాజమాన్యమున, బహిరంగసభలో కాంగ్రెసు మంత్రివర్గమువారు గావించిన ఘనకార్యములను గురించియు, హిందీ భాషను నేర్చుకొనవలసిన ఆవశ్యకతనుగూర్చియు సుప్రసిద్ధ బహుపాత్కారమును గురించియు ఉపన్యసించిరి. ఈ సభకు కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీయుత యం. యం. వెంకటాచార్యులు అధ్యక్షత వహించిరి.

నిన్నటిరోజున బొమ్మబ్యాంకి భవనమున పాఠశాల వార్షికోత్సవమునకు శ్రీయుత అన్నాప్రగడ కామేశ్వరరావుగారు హాజరైనారు. కాంగ్రెసు విషయములను గురించియు ఉపన్యసించిరి.

ఫెడరేషనును నిరాకరించుటకు ప్రయత్నపడవలెననిరి. కాంగ్రెసుమూలమునను స్వరాజ్యము సంపాదింపబడవలెననిరి. ప్రతి ఒక్కరును కాంగ్రెసులో చేరవలెను ప్రబోధించిరి. ఈ సభకు మునిసిపల్ వైస్‌చైర్మన్, శ్రీ యం. శ్రీనివాసాచార్యులు అధ్యక్షత వహించిరి. అధ్యక్షులు దేవస్థానంవుద్యోగస్థులుకొందరు మద్రాసు సెక్రటేరియటు జరుపుచుండు ఎలక్షనులలో గూడను నిష్పక్షపాతముగ పనిచేయనియు, కాంగ్రెసుకు బద్ధులుగ పనిచేయనియు, ఎలక్షనులలో పాల్గొనమనియు మంత్రివర్గమువారు ఎన్నిచోటులగ ఉపన్యాసములలో తెలిపినను అట్టివారి నలహాలను చెడచివిలెట్టుట ఏలాటిన్యాయమో మహాజనులారా గుర్తించుకొనవలెననిరి. దేవస్థానం వుద్యోగస్థులవర్యులను ఖండించుచు మాట్లాడిరి.

మద్యపాననిషేధము

మదనపల్లి తాలూకాలో ప్రచారము

(స్వకీయవిలేఖరి)

మదనపల్లి, ఆగస్టు 18:—

మదనపల్లిలో శ్రీయుతులు కె. సాల్మన్సు (డిస్ట్రిక్ట్ కాంగ్రెసు ప్రచారకులు) యన్. రాధాకృష్ణయ్యశెట్టి (డిస్ట్రిక్టుకాంగ్రెసు సహాయ కార్యదర్శి) ఆర్. వేంకటనారాయణ, టి. యం. సుబ్బరావు(తా. కాం. సం. కార్యదర్శి) అద్దుల్ కరీముగార్లు ప్రతిదినము సాయంత్రము రాత్రిళ్లు చాకలవీధి, మంగళవీధి, హరిజనుల పల్లెలలోను, కల్లుగళ్లవద్దను ఉపన్యాసాలద్వారాను, పాటలు, భజనలద్వారాను, గ్రామస్థులను మాలయునను మద్యపాన నిషేధమునుగూర్చి ఉపన్యాసాలిస్తు ఇప్పటినుండే కల్లుసారాయి త్రాగుట మానుకోవలెననియు, అక్టోబరు 1 వ తేదీనాడు బొత్తిగ కల్లుగళ్లు మూసివేయబడుననియు, కల్లుత్రాగడు వల్ల గల్గునష్టాలను వివరిస్తూ, నేలంలోపలి ప్రజలు త్రాగుబోతులు సంతోషంగ ఉండాలంటే, కొంత డబ్బు సేకరించి, తినుటకు కట్టుటకు సున్నకావాలంటే, మద్యపానము త్రాగుట మానుకోవలెనని ప్రబోధము చేస్తున్నారు.

నుదనపల్లిలో వివిధసంస్థలు తాలూకా కాంగ్రెసుసంఘము, పట్టణ కాంగ్రెసు సంఘము, ఉద్యోగస్థులసంఘము, వై. యం. సి. ఏ. వారు దివ్యజ్ఞానసమాజమువారు తదితర పెక్కుసంస్థలు మద్యపాన నిషేధమునుగూర్చి సుగుణాలాంజ్లకు, హరిజనులకు తదితరత్రాగుబోతులకు ప్రతిదినము కల్లుత్రాగుట మానుకోవలెనని ఉపన్యాసాలిస్తుపై జెప్పినసంఘాలన్నియు కదుత్రద్దతో మద్యపాననిషేధములోపాల్గొన్నవి.

అంతియగాక మదనపల్లి శైవ్రవ దేవాలయమువారు అక్టోబరు మొదటి ఆదివారము మద్యపాననిషేధ దినముగ భావించి,ఆనాడు మద్యపాననిషేధంలో తదితర సంఘాలకు తగు సహకారమొసంగుటకు తీర్మానించినారు. మదనపల్లి ఆరోగ్య సంఘమువారు మొన్నటిదినము శ్రీ యం. వేంకటరామయ్యగారి అధ్యక్షతను సమావేశమై మద్యపాననిషేధ ప్రచారములో తాపేలాసున ప్రభుత్వానికి సహాయ మొనరించుటను గూర్చి చర్చించి, అందుకు తగు ఏర్పాట్లు గావించునట్లు తెలియుచున్నది.

మదనపల్లి తాలూకా

మద్యపాననిషేధ ప్రచారసమితి

మొన్నటిదినము మదనపల్లి తాలూకా మద్యపాననిషేధ ప్రచారసమితివారు సమావేశమై జయప్రదముగ మద్యపాననిషేధ ప్రచారము ఊళ్లలో జరుగుటకు, తగు కార్యక్రమమును ఏర్పాటు గావించి, ప్రతిగ్రామములోను, త్రాగుడు వారి జనాభాను తీసుకొనుటకును, 10 రోజుల కొక పర్యాయము, ప్రచారపుసమితియొక్క నివేదికను తయారుచేయుటకును తీర్మానించుచు సరిహద్దు గ్రామాలలో ఏలాసన విశిలెన్నుసంఘాలద్వారా మద్యపాననిషేధ ప్రచారం కొనసాగుటనుగూర్చి చర్చించిరి.

దివ్యజ్ఞానోన్నత పాఠశాల

ఆంగ్ల సారస్వతసంఘము

దివ్యజ్ఞానోన్నత పాఠశాల విద్యార్థులు మొన్నటి దినము శ్రీమతి కమలాబాయి త్రిలోకికరు యం. ఏ. గారి అధ్యక్షతన "మతబోధము పాఠశాలలో ఆవశ్యకమా?" అను విషయమును గూర్చి చర్చించిరి.

శ్రీమతి కమలాబాయి త్రిలోకికరుగారు ముచ్చటించుచు, ప్రతి పాఠశాలలోను విద్యార్థులకు మతబోధను గూర్చి తప్పక ప్రత్యేకముగ ఏర్పాటు చేయవలెననియు, బోధలన్నిటికంటె మతబోధము నకు ప్రాముఖ్య మీయవలెననియు, మతబోధవల్లనే ఎక్కువగ బాలుర గుణశీలాదులు ఆధారపడి యుండునని యు తెలియజేసిరి.

మదనపల్లి పంచాయతీ

ఉచితపఠనమందిరము

మదనపల్లిలో దాదాపు 5,6, సంవత్సరములగ ప్రజలందరు సౌకర్యముగవచ్చి పత్రికలు చదువు కొనుటకు ఉచితపఠనమందిరముగాని, పుస్తక భాండాగారముగాని లేకపోయెను. పంచాయతీ స్పెషలు ఆఫీసరుగారైన శ్రీ వి. బ్రహ్మయ్యశాస్త్రిగారు మరల ప్రజల కీయవకాశము నొసంగినందులకు వారెంతయు కృతజ్ఞులు. ఉచితపఠన మందిరమును ఏర్పాటు చేయుటయే గాక పుస్తక భాండాగారమును హుక ఏర్పాటు చేయుచున్నారు.

కాళీపట్నం 144 సెక్షను

జిల్లాకలెక్టరుకు రైతుల మొర

పాలకొల్లు, ఆగస్టు 17:—

జిల్లాఅధికారులు, కాంగ్రెసునాయకులుకూడా కాళీపట్టణము వెళ్లిరి. 16-8-38 తేదీన జిల్లాకలెక్టరు సూనవేదనరాజా బి. ఏ. గారు కొంతిమంది జిల్లాఉద్యోగులతో వచ్చిరి. కాంగ్రెసువారిలో తాలూకా అధ్యక్షులైన ఉ. రామంగారును కార్యదర్శి ఉద్దరాజు సూర్యరాజుగారును తాలూకా రైతుసంఘకార్యదర్శి కలపండి బంగారంగారును శ్రీ శాస్త్రియల్ నర్సాపురంగార్లు హాజరావచ్చారు.

రైతులు వంసలాదిగావచ్చి పరిస్థితిని నెప్పుకున్నారు. తిరతరములనుండి ప్రజలతో చేపలు పట్టి జీవించేవారమనియు, కాలవచ్చినతర్వాత ఆవృత్తి పూర్తిగా పోయిందనియు, నూతనముగా వచ్చిన కాల్వప్రవాహముతో వ్యవసాయం చేసుకొనకుండా జనిమాందారుగారు 144 సెక్షను అడ్డు వస్తున్నాయని, జీవనోపాధిలేక అల్లాడుచున్నామనియు, జీవనోపాధికి మార్గము మాపుభారము ఏలినవారిపై నున్నదని విన్నవించుకొన్నారు.

కలెక్టరుగారు చూపపాడు, కాళీపట్టణము గ్రామములు రైతుల పూరికొంపలు చూచారు. రైతులుకష్టాలు చెప్పుకునేటప్పుడు ప్రశ్నలు వేశారు. 144-వ సెక్షను 20-వ తేదీతో రద్దు అవుకుందనియు, రైతులుగాని జమీందారుగారిపార్టీవారుగాని ఎవరైననుసరే, శాంతికి భంగకరంగా వర్తించిన శిక్షకు పాత్రులౌతారని హెచ్చరించారు. రైతులు శాంతముగానే యున్నారు. (ఇ. వి.)

కేశవరం వార్తలు

కోపూరు, ఆగస్టు 19:—

18 వ తేదీని యీ గ్రామపునర్నిర్మాణకేంద్ర సంఘ అధ్యక్షులు జిల్లాబోర్డు లైబ్రరీ గ్రంథాలయ భవనమున శ్రీ కళీడ్డాడి గంగరాజుగారి అధ్యక్షతక్రిందను మధ్యాహ్నము 4 లగాయతు సాయంకాలము 6-30 వరకు మహాసభను ఏర్పాటుచేసిరి. ఈ సభలో శ్రీ సుబ్బారావుగారు సోషలిజము గాంధియిజము అను దానినిగూర్చియు, రాబోవు మహాసంగ్రామము భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యమునుగూర్చి ఉపన్యసించిరి. (స్వ. వి.)

భట్టిప్రోలు పంచాయితీకోర్టు

భట్టిప్రోలు, ఆగస్టు 18:—

భట్టిప్రోలు పంచాతీకోర్టు అధ్యక్షుని ఎన్నికలో భట్టిప్రోలు హనుమంతరావు (కాంగ్రెసు) గారు ప్రెసిడెంటుగా యెన్నుకొనబడిరి. (స్వ. వి.)

ప్రత్యేకదసరాసంచిక

[ఆంధ్ర (సచిత్ర) వారపత్రిక]

1938 ప్రత్యేక దసరా సంచిక ఆంధ్ర (సచిత్ర) వారపత్రిక తరఫున అక్టోబరు 5 వ తేదీ బుధవారమునాడు వెలువడును.

ఇందు సాంఘిక, రాజకీయ, అర్థికసంబంధము లగు వ్యాసరాజములు, ముఖ్యముగా ఆంధ్రరాష్ట్ర సమస్య కుత్తేజము గలిగించు వ్యాసములు, కథలు, విజ్ఞానప్రదాయకము లగు అనేక ఇతర విషయములు సుప్రసిద్ధ ఆంధ్ర మహాశయులచే వ్రాయబడును.

క్రౌను 1/2 సైజులో చక్కని గ్లేజుకాగితములమీద ముద్రింపబడి, రెండురంగుల చిత్రము గల అర్టువేకరు ముఖపత్రముతో యీ సంచిక సర్వాంగసుందరముగ నలరారుచుండును. ప్రకృతి చిత్రములు, రేఖాచిత్రములు, ఛాయాచిత్రములు అనేకము ముద్రింపబడును.

వ్యాసకర్తలును, కథకులును, చిత్రకారులును మా యీ యుద్యమమునకు సంపూర్ణ సాహాయ్య మొసర్చి, పత్రిక సర్వాంగసంశోభితముగా నుండుటకు తోడ్పడవలయునని ప్రార్థించుచున్నాము. సాధ్యమైనంతత్వరలో వ్యాసములు, పద్యములు, చిత్రములు, కథలు మొదలైనవి వ్రాసిపంపవలయునని అర్థించుచున్నాము.

ప్రకటనదారులు వెంటనే త్వరపడి తమ ప్రకటనలను పంపుకొనుట మంచిది. సెప్టెంబరు 15-వతేదీ వరకు మాత్రమే ప్రకటనలు అంగీకరింపబడును.

మేనేజరు,

ఆంధ్ర వారపత్రిక, మద్రాసు.

"భారతదేశం అంతా వొకటే - దేశసేవకులకు రాష్ట్ర భాషా విభేదాలు లేవు"

రాజేంద్రబాబు, బజాజ్ గార్లకు చెన్నపురి కార్పొరేషను స్వాగతము

నాయకుల ప్రత్యుత్తరము

చెన్నపట్నం, ఆగస్టు 21:—

త్యాగమూర్తులును, దేశసేవాపరతంత్రులును, అఖిలభారతనాయకులును, మహాత్ముని అనుయాయులలో ముఖ్యులైన శ్రీ రాజేంద్రప్రసాద్, జమ్నాలాల్ బజాజ్ గార్లకు చెన్నపురి కార్పొరేషనువారు మొన్నసాయంత్రం 6-30 గంటలకు రిప్పన్ భవనమున స్వాగతపత్రము లార్పించిరి.

నాయకులనుసందర్శించు కుతూహలముతో పౌరులుసేకులు కార్పొరేషనుభవనమున కరుగెంచిరి. సభాభవనమున శ్రీ సి. రాజగోపాలాచారి, కె. రామన్ మీనన్, వి. ఐ. మునిసామి పిళ్లై, కొండ వెంకటప్పయ్యపంతులు, యస్. రామనాథన్, మాగంటి బాపినీడు, బి. పెరుమాళ్ నాయుడు, మోటూరి సత్యనారాయణ ప్రభృతులసేకులుండిరి. జాతీయగీతములతో కార్యక్రమము ప్రారంభమాయెను. కార్పొరేషనుసభ్యులందరు మేయరుగారు అతిథులకు పరిచయము చేసిన మిమ్మట ఈక్రిందివిధముగ సన్మానపత్రసమర్పణము జరిగెను.

శ్రీ రాజేంద్రప్రసాదుగారికి:

"మీ రొనర్చిన అసమానమగు ప్రజాసేవలను సగర్వముతో మేము వీక్షించినాము. సార్వజనీన దేశోద్ధరణకై మీ రొనర్చిన త్యాగాన్ని వేనోళ్ల మేం ప్రశంసిస్తున్నాము. కోట్లకొలది భారతీయుల సాంఘిక, రాజకీయాభ్యుదయానికై నిరంతరం మీరు పడెడిశ్రమకు, మీ దీర్ఘపరతంత్రతకు ఇవే మాజోహారులు. బీహారువరదలప్పుడూ, బీహారుభూకంప మేర్పడినప్పుడు మీరు చేసినసేవ భరతవర్షమెన్నటికైనా మరువకలదా? కార్మికకర్షకుల స్థితిని పునరుద్ధరించుటకై మీ రొనర్చిన కృషి ఫలప్రదమగుట మా కెంతయో సంతసము. మాతృదేశారాధనకై తా మింకను అనేకసంవత్సరములాయురారోగ్యసంపన్నులై యుండుదురని ప్రార్థించుచున్నాము.

శ్రీ బజాజుగారికి:

మహాశయా! తాము మా కపరిమితులుకారు. స్వార్థవిరహితమైన తమసేవచేతను, త్యాగగుణచేతను తమకీర్తి దేశం నాల్గుమూలలా వ్యాప్తమయ్యేవున్నది. అనేకములైన సదుద్యమాలకు మీరు అనల్పమైన దానధర్మాలు చేయుటయే కాకుండా, ఏతదాశయస్ఫూర్తికై అహోరాత్రాలు శ్రమిస్తున్నారు. భారతదేశ గ్రామపరిశ్రమల సంఘం, అఖిలభారత హిందీప్రచారసభ, యావద్భారతతంతుకారకసంఘము, గాంధీసేవాసంఘము ఈ మొదలైన సంస్థలకు మీ రొనర్చిన ఆర్థిక సహాయము సామాన్యమైనదా? మీ విదేశగమనం, మీ ధార్మికచింతను తరతరములవారు సంస్మరించెదరు. లేమరు పూర్ణాయుష్మంతులై లేమ సంకల్ప సిద్ధిని గాంచెదరుగాక."

శ్రీ రాజేంద్రప్రసాద్ గారి సమాధానము

మారాష్ట్రంలో, సంభవించిన భూకంపము, వరదల ఆపత్సమయంలో నే చేసిన స్వల్పసేవలను మీరు ప్రశంసించారు. మీ రీమాట లంటూవుండగనే మా రాష్ట్రంలో వరదల వల్ల ప్రజ లిప్పుడు బాధపడుతున్నారు. ఆ విషయం నా కెంతో సంతాపం కలిగిస్తున్నది. వరదలు మారాష్ట్రానికి ఏటేటా వచ్చే వాడుక అయినట్టు తోస్తున్నది. ప్రజాసేవ చేయటానికి సంసిద్ధంగా వుండే ప్రభుత్వం ప్రస్తుతం మారాష్ట్రంలో ఏర్పడివుండనప్పటికీ, ప్రకృతిమాత్రం మామీద నిర్దయ దాల్చినట్టు కన్పిస్తున్నది. మేము విపత్పరంపరలో మునిగిన ఆరోజులలో దేశంయావత్తూ మాకండగా నిలిచి తోడ్పడుటంవల్ల మా కెంతో ధైర్యంగా వుండెను. ముఖ్యంగా చెన్నరాష్ట్రము, చెన్నపట్టణము మాకు తోడ్పడినవిషయం మేము మరువలేము.

రాజేంద్రప్రసాదు

భారతదేశం అంతా వొకటే!

మేము ఆత్యంతమైన విపదపరిస్థితులకు లోనైనా, ఆటువంటిస్థితిలోహూడా భారతదేశం యావత్తూ వొకటేననీ, దేశంలో ఒకభాగం కష్టాలపాలైతే దేశంమొత్తంమీద ప్రజలంతా బాధలపాలైనట్టు భావించెదరనీ ప్రపంచానికి చూపగలిగితిమి. కులము, మతము, భాష, రాష్ట్రము పెద్ద, చిన్న ఏవిధమైన భేదము గమనించకుండ సమస్తమైనవారును మాకు సాయంచేశారు. ఆ మేలును నెన్నటికి మరువలేము.

సేవచేయుట విధాయకము:

మనదేశం అతివిశాలమైనది. మన సమస్యలగణితమైనవి. ఈసమస్యల నన్నిటిని పరిష్కరింపసంకల్పించి, సదుద్దేశమై కృషిచేయుచా రెందరో లేరు. జరుగవలసినపని చూచినచో వారికితి నిస్సహాయముగ తోచును. ఏ కొలదిమాత్రమో దేశసేవచేయుటకు మాబోంట్ల కవకాశము, భాగ్యమనరానేని అది మా యదృష్టమని భావింపవలెనే గాని అందుకై మమ్ము సంస్తుతింపబనిలేదు. మీ రాష్ట్రము, మీనగరము ప్రజాసేవకు చేర్పడినది; సస్సంప్రదాయములు కలది. మిమ్ములను ఈ సంస్థకు ఎన్నుకొనిన పౌరజనుల క్షేమమార్గయుక్తే మీప్రధాన కర్తవ్యమని మరువరాదు. కార్పొరేషనులు మొదలైనవానిలో హూడ, పురపాలకసభ్యులుమాత్రమే కాక, తక్కిన ప్రజాసేవకులు తమతమ అభిరుచుల ననుసరించి అనేకవిధములైన ప్రజాక్షేమంకరోద్యమములలో పాల్గొనవచ్చును. మనదేశమున అట్టి సేవాపరాయణులు, త్యాగశీలు రుండుట చూచి, మనదేశపు భావిభాగ్యోదయమును గూర్చి నేను సంపూర్ణ విశ్వాసము కలిగియున్నాను. ఇంతటి విశాల భూఖండమునందు ప్రజలలో అభిప్రాయభేదములుండుట అసహజముకాదు. ఈయభిప్రాయభేదములెట్లున్నను, దేశసేవకుల, ప్రజాహితచింతకుల ఆశయము లొక్కటియే. ఈ దేశమున నివసించు కోటానుకోట్ల ప్రజల సుఖజీవనముకంటెను కోరదగిన వస్తువు మరొక్కటి లేదు. కార్పొరేషను సభ్యులను మీ రెల్లరు ఈ నగరముయొక్కయు, ఈ దేశముయొక్కయు అభివృద్ధికై అనవరతము పాటుబడెదరు గాక" యనిరి. (హర్షధ్వనులు)

శ్రీ జమ్నాలాల్ బజాజ్

హిందీయందు ప్రత్యుత్తరమొసంగుచు నిర్మాణకార్యక్రమమందు తాముచేయగలిగిన స్వల్పమైన సేవలు ప్రతియొక్కరును చేయజాలినవే ననియు, నిర్వాణకార్య నిర్వహణమువల్లనే మనదేశమును సుభిక్షముగను, బలకరముగను చేయగలమనియు, చెన్నపట్టణము భారతదేశమునందలి ప్రధానపట్టణములలో నొక్కటనియు, నగరపాలక సభ్యులీ నగరమును మరింత సుందరముగను ఆదర్శప్రాయముగను చేయవలెనని అభిలషించుచున్నామనియు, ఈ రాష్ట్రమున కుశాగ్రబుద్ధులు, అనుభవజ్ఞులు పెక్కండ్రు కలరనియు, వారి యమూల్యమైన సలహాల ననుసరించి యీ నగరమును మహోన్నతముగ చేయుటకు ప్రతియొక్కరును సంకల్పింపవలెననిరి.

హర్షధ్వనులు చెలరేగ సభముగిసినది.

సాంఘిక పరిష్కారము

సిమ్లాలో నిరసనసభ

సిమ్లా, ఆగస్టు 19:—

నిన్నసాయంకాలము ఆర్యసమాజ హాలులో కాంగ్రెసు సేవాసమితిపార్టీవారి యేర్పాటు ప్రకారము భారత అసెంబ్లీ అధ్యక్షుడు ఏ. సి. దత్తాగారి ఆధిపత్యముక్రింద జరిగిన బహిరంగ సభలో బ్రిటిషువారు చేపిన సాంఘికపరిష్కారమును తీవ్రముగా నిరసించుచు చాలమంది ఉపన్యసించిరి.

మింటుప్రభువు గవర్నరు జనరలుగా నుండినప్పటినుండి 1932లో రామ్సేమెక్డొనాల్డు బ్రిటను ప్రధానమంత్రిగానుండి సాంఘికపరిష్కారమును చేయువరకును ఇండియాలో జరిగిన విషయములను ఇప్పటి ముస్లింలీగు పార్టీనిగూర్చి భాయీపరమానందుగారు ఉపన్యసించిరి.

"ఈ సాంఘికపరిష్కారమును బ్రిటను దొరతనమువారు చేయుటవలననే కలకత్తా విశ్వవిద్యాలయమున కొక ముస్లిం వైస్ఛాన్సలరగుట యును యూనివర్సిటియనులపక్ష మేర్పడుటయును గూడ తటస్థించెను. బెంగాలు అసెంబ్లీలో నున్న 250 స్థానములలోను హిందువులకు 50 స్థానములు గూడ లభించలేదు. బెంగాలులో జనసంఖ్యను బట్టి హిందువులకు 125 స్థానములు రావలసియుండగా 50 స్థానములు గూడ లేదు." అని పండిత ఎల్. కే. మైత్రగారు నుడివిరి.

బ్రిటను దొరతనమువారు చేసిన సాంఘికపరిష్కారమువలననే పంజాబుకు యీఅనర్థము లన్నియును కలిగినవి. ఇపుడు ప్రధానమంత్రి వ్యవసాయదారుల బిల్లును నుపసంహరింపగలిగెను" అని సర్దారు శాంతాసింగుగారు నుడివిరి.

సర్ గోపాలచందునరాంసు, డాక్టరు ఖరే, ఎం. ఎస్. ఆనీగార్లు మున్నగువారు సభలో దీనిని నిరసించుచు మాటలాడిరి.

బ్రిటిషు దొరతనమువారు సాంఘికపరిష్కారమును చేయుటవలననే ఇండియాలోని ముస్లిములు యితర ముస్లిమదేశములను గూర్చి హెచ్చుగా నాలోచించుటయును ఇస్లాంమతమునకు అధిక మగు ప్రాముఖ్యము నిచ్చుటయును గూడ తటస్థించినవి. స్వార్థపరత్వములేని పరిష్కర్తయే యిట్టి పరిష్కారమును చేయవలెను. ఈ పరిష్కారమటుల చేయబడలేదుగాన నిది పరిపూర్ణమైన పరిష్కారము కాదు. ఇండియను సేనలు కాంగ్రెసువారు సమష్టినియోజకవర్గములను బలపరుచుచున్నారు గాన జాతీయవాదులగు సవర్ణులు కాంగ్రెసుపై నాధారపడ వీలులేదు" అని పలువురు నుడివిరి. (అ. ప్రే.)

విదురాశ్వత్థం విచారణ

దస్తావేజులను ప్రకటించడానికి ప్రభుత్వంవారి సంశయము

కమిటీసభ్యుని హెచ్చరిక

బెంగుళూరు, ఆగస్టు 19:—

పోలీసువారు తయారుచేసి ఉంచుకొనే ఫస్టు ఇన్ఫర్మేషను బుక్ అనే దస్తావేజును ప్రకటించవలసినదని ప్రజల వక్కీలైన రాజుగారు విచారణ సమయమున కోరియుండిరి. ఇంకా దానిని ఎందుకు బయటపెట్టలేదని రాజుగారు మళ్లీ ఇవ్వాళ అడిగారు. అటువంటి దస్తావేజు ఇప్పుడు తయారు కావటంలేదని ప్రభుత్వంవారి వక్కీలు బదులు చెప్పాడు. ఆ దస్తావేజుయొక్క స్వరూపం ఎట్లా ఉంటుందో దానిలోని అంశాలేమిటో తెలియడానికి వీలుగా పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలుగారు దస్తావేజు ప్రతిని తమకు ఇటివలనే పంపియుంపగా ప్రభుత్వంవారి వక్కీలు పైవిధంగా చెప్పటం ఆశ్చర్యం కలిగిస్తున్నదని రాజుగారన్నారు.

తరువాత జిల్లాపోలీసు సూపరింటెండెంట్లు వ్రాసియుంచుకొనే దస్తావేజు బయటపెట్టవలెననే విషయం ప్రస్తావనకు వచ్చింది. అవి చాలా రహస్యమైనవి. వాటిని బయటపెట్టడానికి వీలులేదని ప్రభుత్వంవారి వక్కీలు వాదించాడు. విచారణ చేస్తున్న కమిటీ సభ్యులకైనా చూపించవలసిందని రాజుగారు కోరారు.

"వాటిని బయటపెడితే, నిజం తేలిపోతుంది"

వాటిని బయటపెడితే నిజం తేలిపోతుంది నాకంఠశోష, సాక్ష్యంమూలంగా కాలహరణమూ లేకుండా పోతుంది, అని గూడా రాజుగారు చెప్పారు.

కమిటీసభ్యుని హెచ్చరిక

ఆ దస్తావేజులను కమిటీవారివిడుట ప్రభుత్వంవారి వకీలు ఆలస్యంలేకుండా ఉంచాలి అని కమిటీసభ్యులైన దివాన్‌బహదూరు హెచ్చరించారు.

ఇవ్వాళ సాక్ష్యమిచ్చింది ఒక్కరే. వారు గోరిబిదనూర్ కాంగ్రెసుకమిటీ కార్యదర్శియైన శ్రీపాలయ్యగారు. ఏప్రిలు 18 వ తేదీ శాసనోల్లంఘన సంసిద్ధులను తయారు చేస్తున్నందుకు, మేజిస్ట్రేటుగారి ఉత్తర్వును మీరినందుకు వీరు అరెస్టు కాబడిరి. గోరిబిదనూరులో కాంగ్రెసు యాజమాన్యాన జరిగేసభ లతిశాంతంగా జరుగుచుండెను గాని ప్రజలేమాత్రమూ మర్యాద తప్పి వర్తించెడివారు కారని చెప్పి, విదురాశ్వత్థం కాల్పులవల్ల మరణించిన స్త్రీపురుషుల పేర్ల పట్టికను తాము తయారుచేసిన దానిని వీరు చదివి వినిపించారు. (అ. ప్రే.)

మధ్యరాష్ట్ర మంత్రులు

రాష్ట్రసంచారము

జబల్పూరు, ఆగస్టు 20:—

మధ్యరాష్ట్ర ప్రధానమంత్రి గౌ॥ పండిత ఉక్క, గౌ॥ మిశ్రగారితో యిక్కడికి నాగపూరు నుండి యీ సాయంత్రం వచ్చిరి. ఇక్కడ వారి కార్యక్రమం చాలా ఉన్నది.

క్రిమినలుకేసులలో విడుదలలమీద అప్పీలు చేయుటకు ప్రభుత్వమునకు గల అధికారమును తీసివేయుచు శాసనము చేయనున్నారా అని అడుగ ఆవిషయం ప్రభుత్వ విచారణలోకి రాలేదనియు ఆలోచన లేదనియు ప్రధానమంత్రి చెప్పెను.

మహాత్మునకు రాయబారము

నాగపూరు, ఆగస్టు 19:—

దాదాపు నూరుమంది యువజనులు విద్యార్థులు వర్కింగుకమిటీ డాక్టరు ఖరేపై చేసిన తీర్మానమున కసమ్మతి తెల్పుటకు నేగానుకు మహాత్మునివద్దకు 21-వ తేదీ పోయెదరు. గాంధిజీ వారలు చెప్పనది వినుటకును అంగీకరించిరట. (అ. ప్రే.)

గ్రామములలో ఫలవృక్షముల తోటలు

అలహాబాదు, ఆగస్టు 19:—

సంయుక్తరాష్ట్రములలోని గ్రామములలో ఫలవృక్షముల తోటలను హెచ్చుగా పెంచవలెనని గ్రామాభివర్ధక శాఖాధికారిప్రచారము చేయుచున్నాడు. మండల సంఘములవారు (ఒక వారము రోజులు ఫలవృక్షములను నాటుటకు యేర్పరుపవలెనని యితడు సూచించెను. ఆ వారములో ఉద్యోగులను ప్రముఖులును గ్రామములకు వెళ్లి నిర్ణీతస్థలములలో ఫలవృక్షములను నాటెదరు. మిక్కిలి తక్కువ ధరకు ఫలవృక్షముల మొక్కలు గ్రామస్థుల కియ్యబడును. దానినిగూర్చి గొప్ప ప్రచారము గూడ జరుగును. (అ. ప్రే.)

ఆంధ్రవైద్య పట్టములు

రికగ్నిషనునుగురించి అసెంబ్లీలో ప్రశ్నలు

వైద్యశాఖమంత్రి సమాధానము

సప్లిమెంటరీ గ్రాంటులు అధ్యక్షుని సూచన

మదరాసు, ఆగస్టు 21:—

మహబూబు అలీబేగుగారు, (1) ఇండియను మెడికలు కౌన్సిలువారు, విశాఖపట్నం వైద్యకలాశాలను రికగ్నైజు చేయుటకుగాను, ముందుగ చేయింపవలసినదని సూచించిన అభివృద్ధుల నన్నిటిని ప్రభుత్వమువారు చేయించిరా? (2) విశాఖపట్నం వైద్యకలాశాల పట్టభద్రులకు రికగ్నిషను లేకపోవుటచే కలుగుచున్నకష్టము లెవ్వి? (3) విశాఖపట్నం వైద్యవిద్యార్థు లనుభవించుచున్న కష్టములు తొలగించుటకు ఎంతకాలము పట్టును, అని ప్రశ్నించిరి.

వైద్యశాఖామంత్రి గౌ॥ రాజన్‌గారు సమాధానమొసగుచు, ఇటుల నుడివిరి:- విశాఖపట్నంలోని కింగుజార్జి ఆస్పత్రికి, అవుట్‌పేషంటు డిపార్టుమెంటును, సుఖరోగముల డిపార్టుమెంటును నిర్మించుటకు ప్రభుత్వమువా రీవత్సరము 815 వేలను మంజూరుచేసిరి. వానిని నిర్మించుచున్నారు. పనిజరుగుచున్నది. వైద్యకలాశాల విద్యార్థులకు తగిన ట్రెయినింగు నొసగుట కిది అవసరము. ఆ పని ముగియువరకు, ప్రసవవైద్యశాఖకు ప్రత్యేకభవనముల నిర్మించుటకు పూనుకొనుటకు వీలులేదు.

ఆంధ్ర వైద్య పట్టభద్రులు ఇతర వైద్యపట్టభద్రులవలెనే, రాష్ట్రీయ మెడికలు రిజిస్టరులందు చేరవచ్చును. ఇండియన్ మెడికలు కౌన్సిలువారి రికగ్నిషను లేకపోవుటచే యేర్పడిన ఇబ్బందులు, వారి రికగ్నిషనుపొందువరకును తొలగజాలవు. ఈవిషయమై ప్రభుత్వమువారు, ఇండియన్ మెడికలుకౌన్సిలుకు వ్రాసిరి. అక్టోబరు 24 తేదీన మెడికలు కౌన్సిలు సమావేశమగును. ఆంధ్ర వైద్య పట్టభద్రులను రికగ్నయిజుచేయువిషయ మా సమయమున చర్చింపబడును.

గద్దెరంగయ్యనాయుడుగారు:—ప్రభుత్వమువారి వత్సరము ఆయవ్యయ పట్టికలో ప్రత్యేకించిన మొత్తముతో, మెడికలు కౌన్సిలువారు సూచించిన మరతులన్నియును సంతృప్తిపరుపబడునా?

మంత్రిగారు:—1937 సం॥న మెడికలు కౌన్సిలువా రంపిన నివేదికలో సూచింపబడిన మరతులన్నియు సంతృప్తిపరుపబడును.

ఇండియను మెడికలు కౌన్సిలు రికగ్నిషను లేకపోవుటవలన ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టభద్రుల కీదేశమున నెట్టినష్టమునులేదు. ఆంగ్లదేశమున ఉన్నతవిద్యకువెళ్లుచో మాత్రమచట ప్రిలిమరీపరీక్షకు హాజరైనవలసియుండును.

మహబూబు అలీబేగుగారు:—ఆంధ్ర వైద్య పట్టభద్రులు ఐ. ఎం. ఎస్. పదవులలో చేర్చుకొనబడజాలరను విషయము నిజమేనా?

మంత్రి:—ఐ. ఎం. ఎస్. పదవులకు నియమింపబడు విషయము, ఒక్క ఇండియను డిగ్రీల మీదనే ఆధారపడియుండదు. ఆంధ్రపట్టభద్రులపై ప్రత్యేమను ఆంక్ష యెద్దియునులేదు. ఆపదవులకు శిఫార్సుచేయుట కొక పెక్షనుబోర్డు వున్నది. వారు తలచుకొనుచో, ఆంధ్రవైద్య పట్టభద్రులనుగూడ చేర్చుకొనవచ్చును.

ఆలీబేగుగారు:—మదరాసునందలి క్షయరోగ వైద్యశాలలో ఆంధ్ర వైద్య పట్టభద్రులకు, ట్రెయినింగు నిచ్చుటకు నిరాకరించిన విషయము నిజమేనా?

మంత్రిగారు:—నిజముకాదు.

ప్ర:—ఇండియన్ మెడికలు రికగ్నిషను లేకపోవుటచే, ఆంధ్రవైద్యపట్టభద్రులను, వైద్యశాఖవారు తమ శాఖలో వైద్యపదవులకు నియమించుటలేదను విషయము నిజమేనా?

మంత్రిగారు:—ఆవిషయమును వైద్యేకంపెనీలవారిని అడుగవలెను.

ఆలీబేగుగారు:—ప్రసూతి చికిత్సలయందు శిక్షణమందుటకు ఆంధ్రవైద్య విద్యార్థులిపుడు మదరాసు రావలసియున్నది. గదా? విశాఖపట్నం వైద్యాలయములోనే, ప్రసూతి వైద్యాలయమునుగూడ ఏర్పరచినచో ఈ యవస్థ తిప్పును గదా?

మంత్రిగారు:—మదరాసు వైద్యశాలలయందు శిక్షణము బాగునుండును. అందుచే, ఇచటకు వచ్చి శిక్షణమందుటయే మంచిది.

జి. ఆర్. కృష్ణరావు:—మెడికలు కౌన్సిలు వారుసూచించినసౌకర్యములనువిశాఖపట్నమునసే యేర్పరుపరాదా? అందుకుగల చిక్కేమిటి?

మంత్రిగారు:— ఆంధ్రవైద్యకలాశాల ప్రారంభింపబడి 12 యేండ్లయినది. ఇంతవరకు దానిని గురించి ఆలోచించినవారు లేరు. మేము మంత్రిపదవులకు వచ్చినతోడనే, ఆ కలాశాల నభివృద్ధిపరచి, మెడికలు కౌన్సిలువారి రికగ్నిషను సంపాదించుటకుగాను వారు సూచించిన అభివృద్ధుల నన్నిటిని కావించితిమి. ఆంధ్రవైద్యపట్టములను రికగ్నైజుచేయవలసినదని మెడికలు కౌన్సిలువారిని కోరితిమి. ఆ విషయము అక్టోబరులో చర్చకుపచ్చుచున్నది.

బొంబాయి కతియవార్ విమానటపా

అక్టోబరు 1 నుండి ప్రారంభము

ఏర్ సర్వీసెస్ కంపెనీ కాంట్రాక్టు పొందినది

బొంబాయి, ఆగస్టు 20:—

కతియవారునుండి బొంబాయికి, బొంబాయి నుండి కతియవారుకు, విమానటపా ఏర్పాటైనట్లే. అక్టోబరు 1వ తేదీనుండి అమలుకురాగలదు. వార్జి బొన్సుతూకానికి అర్ధణామాత్రమే.

24 గంటలలో చేరేటపా

రెండుగంటలలో

టపాచేరటానికి ఇప్పుడు 24 గంటలు పట్టుతున్నది. విమానంమీద రెండు గంటలుగూడా పట్టదు. 1½ గంట చాలు.

కాంట్రాక్టుపొందిన కంపెనీ

బొంబాయికి కతియవారుకు మధ్య 7 ప్రయాణికుల విమానాలను ఒక ఏడాదిగా నడుపుతున్న ఏర్ సర్వీసెస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనే పేరుగల కంపెనీ, ఇండియా ప్రభుత్వంవారితో సంప్రతించి, బొంబాయినుండి కతియవారుకు, కతియవారునుండి బొంబాయికి టపాను విమానములమీద తీసుకునిపోయేహక్కును కాంట్రాక్టుగా పొందినది.

ప్రారంభంలో భావనగర్, రాజకోట, జాంనగరు, పోరుబందరు, ఈ విమానటపా సౌకర్యం పొందగలవు.

ఒక్కఆదివారంతప్పితే ప్రతిరోజూ టపా బయలుదేరును. (అ. ప్రే.)

ప్ర:— శ్రీ ప్రసూతి వైద్యశిక్షణమునకు విశాఖపట్నంలోనే యేర్పాటు లొనర్చుట సాధ్యముకాదా?

జ:—తగినన్ని కేసులున్నగాని, విద్యార్థులకు మంచిశిక్షణ యొసగుటకు వీలులేదు. విశాఖపట్నమున వైద్యశాలకు 6,7 వందల ప్రసూతికేసులు మాత్రమేవచ్చును. ఇదిచాలవు. 2,3 వేలైనను వున్నగాని విద్యార్థులకు మంచి అనుభవము కుదురదు. విశాఖపట్నంలో అన్నికేసులు లభించినపు డచటనే ఏర్పాటు చొనర్పవచ్చును. ఆపట్టణమున నిపుడు 65 వేలకంటె ఎక్కువ జనాభాలేదు. అందుచే ప్రస్తుతమచట తగినన్ని కేసులు రావు. అచ్చటిస్థితులు అభివృద్ధిపొందువరకును, వైద్యవిద్యార్థులు మదరాసునకే వచ్చి శిక్షణమందుట సంచిది.

హమీద్ ఖానుగారు:—విశాఖపట్నంలో తగిన వైద్యసౌకర్యములు లేకపోవుటచే, చాలమంది ఆప్రాంతములనుండి మదరాసు వైద్యశాలలకు వచ్చుచున్న విషయము నిజముకాదా?

మంత్రిగారు:—నేనావాదము నంగీకరింపను. తెలుసుజిల్లాలలో తగినసౌకర్యములులేక, అచటనుండి మెటర్నాటీకేసులు మదరాసునకు వచ్చుట లేదు. జిల్లాలలో గూడ హెడ్డు క్వార్టర్సు ఆస్పత్రులలోను, ఇతర ఆస్పత్రులలోను, ప్రతి వత్సరము వేలకొలది ప్రసూతి వ్యాధిగ్రస్తులకు చికిత్స యొనర్చుచున్నారు.

జి. ఆర్. కృష్ణారావుగారు:—విశాఖపట్నం వైద్య కళాశాలలో ప్రవేశ మొసగబడిన 50 మందిలో 35 మంది మాత్రమే చేరిరను విషయము నిజమేనా?

జ:—ఈ 35 సంఖ్య, వెనుకటి వత్సరములతో పోల్చిచూచిన చాల సంతృప్తికరముగనే యున్నది. రికగ్నిషను లేకపోవుటచే, ఆవైద్య పట్టములంతా ఆకర్షకము కావనువిషయము నిజమే. కాని రికగ్నిషను సంపాదించుటకు ప్రభుత్వమువారు గట్టి ప్రయత్నము లొనర్చుచున్నారు.

ఆలీబేగుగారు:—విశాఖపట్నం వైద్యాలయ భవనములకు 815 వేలకంటె ఎక్కువ మొత్తమును ప్రభుత్వమువారు వెచ్చింపవలచలేదను విషయము నిజమేనా?

మంత్రిగారు:—ఇష్టమగుచో, ప్రభుత్వమువారంతకంటె హెచ్చుమొత్తమొసగవచ్చును. ప్రస్తుతము మెడికలు కౌన్సిలువారి షరతులు సంతృప్తిపరచుట కది చాలును కనుక, అంతమొత్తమును మాత్రమే మంజూరుచేసిరి.

జి. కృష్ణరావుగారి ప్రశ్నకు మంత్రిగారు సమాధాన మొసగుచు, ఆంధ్రవైద్య పట్టములకు రికగ్నిషనొసగు విషయమై భారత ప్రభుత్వమువారికిగూడ వ్రాసితిమని దెలిపిరి.

సప్లిమెంటరీ గ్రాంటులు

ప్రశ్నోత్తరములు ముగియగనే క్రొత్తవ్యయములకు సొమ్ము మంజూరుచేయవలసినదని ప్రభుత్వసభ్యులు దెల్పిన ప్రతిపాదనలు చర్చకు తీసుకొనబడెను.

రెవిన్యూమంత్రియగు ప్రకాశంగారు, జిల్లాల పరిపాలన—చిల్లరఖర్చుల శీర్షికక్రింద రు 100 లను మంజూరుచేయవలసినదని ప్రతిపాదించిరి. తూర్పు గోదావరిజిల్లాలోని ఏజన్సీప్రాంతములలోని కోయజాతివారికి వ్యవసాయము నలవరచుటకుగాను మంత్రిగా రొకకార్యక్రమమును ప్రతిపాదించుచు, అందుకు రు 800 లసునని దెలిపిరి. ఈపనికి, శాసనసభవారి అనుమతినందుటకుగాను, పైమొత్తమును గోరుచుంటిమని మంత్రిగారు దెలిపిరి.

అధ్యక్షు లీవిషయమున లేచి, వేర్వేరుశాఖలయందు, ఇదివరకే మంజూరుచేయబడిన సొమ్ము న్నమగూడ, ఆయాశాఖలలో క్రొత్తపనులను ప్రారంభించి వాని కామొత్తమును వెచ్చించుటకు అధికార మున్నటుల లేదని 81 వెక్షను నుదహరించిరి.

ప్రధానమంత్రిగారు సమాధానమొసగుచు, ఒక్కొకశాఖలయందలి చిన్నపనుల కుద్దేశింపబడిన మొత్తములకు గూడ, అట్టి నిర్వచనము వర్తింపదనియు, ఒకశాఖనుండి మరియొకశాఖకు సొమ్మును మార్చినపుడే శాసనసభవారి అనుమతి నందవలసివచ్చుననియు నుడివిరి.

అధ్యక్షు:—ఆదిగముగ ఒకపని కుద్దేశింపబడిన మొత్తమును మరియొకపనికి వెచ్చించుపద్ధతిని, శాసనమునందలి వెక్షనులుగాని, నిబంధనలుగాని అమోదించుట లేదు.

ప్రధానమంత్రి:—ఒక్కొకశాఖలో సొమ్ము నిలచిపోయినను, ఆసొమ్మును శాసనసభవారి అనుమతిపొందకుండ క్రొత్తపనికి వెచ్చింపరాదని 81 వ వెక్షను ఉద్దేశము. ప్రస్తుతమున్న నిబంధన లీవిషయమున అంత స్పష్టముగ లేవు. కాని, క్రొత్తఖర్చులను చర్చించి తమయభిప్రాయమును దెలుపుటకు సభవారి కవకాశ మొసగుటకుగాను ప్రాత ఆచారమే అవలంబింపబడెను.

అధ్యక్షు:—శాసనముప్రకారము ఒక కార్యమునకుద్దేశింపబడిన సొమ్మును ప్రభుత్వమువారిం కొకకార్యమున కుపయోగింప వీలులేదు.

ప్రధానమంత్రి:— ప్రభుత్వమువారు అడిటు శాఖవారితో సంప్రదించి చిన్న మొత్తమైనన్నే తప్ప ప్రతి క్రొత్త ఖర్చుకును గూడ శాసనసభవారి ఆమోదము నందవలెనను సాంప్రదాయము నేర్పఱచుటకు ప్రభుత్వము వారుద్దేశించిరి.

అధ్యక్షుడు:— ఏదో లాంఛనార్థము 100 లను గోరి, దానికి శాసనసభవారి అనుమతి పొంది, దానిని పురస్కరించుకొని తరువాత లక్షలకొలది మొత్తమును వెచ్చింపవచ్చును. ఈ విధముగ ఒక పని కుద్దేశింపబడిన దాని నింకొక కార్యమున కుపయోగింపరాదను మదరాసులెజిస్లేటివు మదరాసు అసెంబ్లీ మొన్నసాయంత్రము సమావేశమైనపుడు, ఆంధ్ర వైద్యపట్టముల రికగ్నిషను గురించియు, విశాఖపట్నం వైద్యశాల అభివృద్ధిని గురించియు నాల ప్రశ్నలడుగ బడెను.

వైద్యశాఖమంత్రి గౌ॥ రాజన్‌గారు సమాధాన మొసగుచు, ఆంధ్ర వైద్యపట్టముల రికగ్నిషను విషయమై ఇండియను మెడికలు కౌన్సిలు వారికిని, భారతప్రభుత్వమువారికిని గూడ గట్టిగ వ్రాసితిమనియు, ఈ విషయము అక్టోబరు 24 తేదీన మెడికలు కౌన్సిలు సమావేశమున చర్చకు వచ్చుననియు ప్రకటించిరి.

ప్రతికార్యమునకు ఎంతమొత్తము కావలెనో దెల్పుచు ప్రత్యేకముగ శాసనసభవారి ఆమోదము నందవలెను.

ప్రధానమంత్రి:—వాయిదావేయదగినదైనచో, ప్రతి క్రొత్తపనికి, క్రొత్తసంవత్సర ప్రారంభము వరకు ప్రభుత్వమువారు వేచియుండెదరు. అటుల వేచియుండుటకు వీలులేనిసందర్భములలోనే ప్రభుత్వమువారు సప్లిమెంటరీ గ్రాంటుల రూపమున సంవత్సర మధ్యమున సభవారి అనుమతిని గోరెదరు. సప్లిమెంటరీ గ్రాంటు లటువిమ్మట ఏవిధమగు చర్చయు లేకయే ఆమోదింపబడెను.

హిందూ ధర్మాదాయముల బోర్డు

పిమ్మట గౌ. రాజన్‌గారు (మంత్రి) ప్రతిపాదింపగా, హిందూ ధర్మాదాయముల బోర్డు నందలి కమిషనరుల సంఖ్యను 4 నుండి 3 కు తగ్గించు తీర్మానమును సభవా రామోదించిరి.

అంతటితో సభాకార్యక్రమము ముగిసెను. తిరిగి నవంబరు 28 తేదీన సభ సమావేశమగునని అధ్యక్షుడు ప్రకటించెను.

రాజకోటలోఆందోళనము

144 వెక్షను ఉల్లంఘించినందుకు అరెస్టులు

రాజకోటు, ఆగస్టు 19:—

రాజకోటలో స్థితిగతులింకను విషమముగానే యున్నవి. 144 వెక్షను ఉల్లంఘించినందులకు యింకను అరెస్టులు జరుగుచున్నవి. ఇప్పటికి 36 గురు అరెస్టుచేయబడిరి.

144 వెక్షనును ఉల్లంఘించుచు సంద్గాపార్కులో 2 సభలుజరిగెను. ఆ సభలకు ప్రజలు విస్తారముగావచ్చిరి. జన్మాష్టమిసంతెను జయప్రదముగా బహిష్కరించినట్లు కనబడుచున్నది. స్థితిగతులను కనిపెట్టుటకు బల్వంతరాయ్ మెహతాగారును, ఇతరసంస్థాన ప్రజానాయకులును యిచ్చటికివచ్చిరి.

శాంతికి భంగముకలగకుండుటకై డెల్వాల దగ్గరనున్న సప్త ప్రయాగల్లో భండారీ అమావాస్యనంత ఈ సంవత్సరము నిషేధింపబడెనని జూనాగాడ్ సంస్థానమువారి ప్రత్యేక గెజెట్టు తెలుపుచున్నది. ఎనను, ఆగస్టు 15 తారీఖున అచ్చటికి యాత్రార్థమై వెళ్లు హిందువులు మాత్రము వెళ్లనివ్వబడుదురు. (అ. ప్రే.)

డిఫెన్సు బిల్లు

అఫ్రోరుముస్లిముల ప్రాతికూల్యము

సత్యమూర్తిగారి నభినందించుట

సిమ్లా, ఆగస్టు 19:—

ముజఫర్‌గర్హ్‌లో జరుగుచున్న అఫ్రోరు ముస్లింసమ

బెంగాలు ఎసెంబ్లీలో గందరగోళము

ఆరోపణలు ప్రత్యారోపణలు

అధ్యక్షునివిషయమై గోస్వామిగారన్నమాటకు ఆక్షేపణ

బెంగాల్ ఎసెంబ్లీలో అసభ్య ప్రవర్తనము

కలకత్తా, ఆగస్టు 19:—

నేటి మధ్యాహ్నము బెంగాల్ ఎసెంబ్లీ సభలో ప్రశ్నోత్తరముల సమయమున ఉద్రేకపూరితములును, అసభ్యములును నగు ఆరోపణలును, ప్రత్యారోపణలును గావించు సన్నివేశము ఆశ్చర్యాత్తుగా నుదయించెను.

ఒక ఉపప్రశ్నకు ప్రత్యుత్తరముగా కొంత మంది ప్రభుత్వోద్యోగియులను నియమించుటకు పూర్వము పత్రికలలో దరఖాస్తులకై కోరబడెనని ప్రధానమంత్రి ఏ. కే. ఫజ్లుల్‌హక్కుగారు చెప్పిరి.

శ్రీ. సి. గోస్వామి: (కాంగ్రెసు) మీరు అబద్ధము చెప్పుచున్నారు.

గోస్వామిగారిట్లనుటకు మంత్రులపక్షమువారు ఆక్షేపించిరి. సభలో శబ్దము, గందరగోళము హెచ్చెను. ఈ గందరగోళములో 'సన్నుసభ నుండి వెడలగొట్టెను పరేకాని మీరు అబద్ధము చెప్పుచున్నారని నేను మరల చెప్పుచున్నాను' అని గోస్వామిగారరచిరి.

గోస్వామిగారికి బదులు చెప్పుచు ప్రధాన మంత్రి యేమో, చెప్పెను. 'దొంగలు' అన్నట్లు ప్రతిపక్షవర్గమువారికి వినబడెను.

అధ్యక్షుడు కల్పించుకొని సభలో శాంతి నెలకొల్పుటకు ప్రభుత్వ ప్రతిపక్షవర్గము నందలి ప్రముఖులు తోడ్పడవలెనని కోరెను.

అధ్యక్షుడు సాయముకోరెను గనుక కాంగ్రెసు డెప్యుటీ లీడరగు తాను సాయపడదలచెననియు, ఉద్రేకసమయమున ఒకవేళ తానేమైన యానినను వాని నుపసంహరించుకొని క్షమాపణ వేడుదు ననియు గోస్వామిగారు చెప్పిరి. తా నీవిధముగా అధ్యక్షునికి తోడ్పడిన తరువాత అధ్యక్షుడు 'రనకు దాను సాయముచేసుకొనును గాక' యని ఆయన చెప్పెను.

'అధ్యక్షుడు తనకుదాను సాయము చేసుకొనవలెను' అను మాటలకు అధ్యక్షుడు ఆక్షేపించి ఆ మాటల అర్థమేమియని గోస్వామిగారి నడిగెను.

సభలో శాంతి నెలకొల్పుటకు తాను సాయము చేసెను గనుక అధ్యక్షుడు సభవారికి తోడ్పడునని తన యర్థమైనట్లు గోస్వామిగారు చెప్పెను.

'అధ్యక్షుడు తనకుదాను సాయము చేసుకొనవలెను' అనుమాటలను కాంగ్రెస్ పార్టీ డిప్యుటీ లీడరగు గోస్వామిగారనుట అక్రమమని అధ్యక్షుడు చెప్పెను. ఐనను, గోస్వామిగారు తరువాత చెప్పిన సంజాయిషీనిబట్టి తాను డిస్క్వాలిఫికేషన్ చర్యగైకొనదలపలేదని తెలిపెను.

ప్రతిపక్షవర్గమువారి నుద్దేశించి 'దొంగలు' అని ప్రధానియన్న మాటను ఆయన ఉపసంహరించుకొనునాయని ప్రతిపక్షవర్గమునందలి కొందరడిగిరి.

వ్యక్తులనుగూర్చి తానట్టిపద ముపయోగించియుండ లేదనియు, ఐనను తాను ఆమాటను ఉపసంహరించుకొన ననియు ప్రధాని చెప్పెను.

మహబుద్దీన్‌గారి ప్రతిపాదనము

ఫలహారానంతరము తిరిగి యీవిషయమై సభలో ప్రస్తావనవచ్చెను. 'ఒకవేళ ఉద్రేకసమయమున నే నేదైన అసభ్య మగు మాట యన్నచో పెద్దమనిషికి ఉచిత మగు నట్లు నేను ఆ మాటల నుపసంహరించుకొందును' అని గోస్వామిగారు చెప్పిరనియు, యిన్ని మినహాయింపులతో గూడిన క్షమాపణముగాక మినహాయింపులు లేని క్షమాపణను గోస్వామిగారు కోరవలె ననియు ప్రభుత్వ ప్రధానసమాపేక్షకుడగు మహబుద్దీన్‌గారు చెప్పిరి. అధ్యక్షుడు తనకుదాను సహాయము చేసుకొనవలెనని గోస్వామిగారన్నమాట అధ్యక్షునిపై నిందమోపు విషయమై ప్రస్తావించుచు తాను ఉద్రేకపూరితుడై ఉన్న సమయమున అట్టి మాట మాట్లాడెనని ఆయన చెప్పెను. తాను అసభ్యముగా మాట్లాడెనని మాటకు ప్రత్యుత్తర మొసంగుచు ప్రధాని కంటె అధికముగా ప్రవర్తించినవాడు సభలో మరెవ్వరు లేరనియు ఆయన చెప్పెను.

అధ్యక్షు డడిగిన మాటకు బదులు చెప్పుచు 'ప్రధాని అబద్ధము చెప్పుచున్నాడు' అనుభాగమునుమాత్రము తాను ఉపసంహరించుకొనుచుండెనని ఆయన చెప్పెను.

కావున అధ్యక్షునివిషయమై గోస్వామిగారన్నమాటను ప్రివిలేజస్ కమిటీకి పంపవలెనని మహబుద్దీన్‌గారు కోరిరి.

ఒక ప్రతిపాదనము లేకుండ నిట్లుచేయ వీలు లేదని డి. సి. సుహ్రావర్దీగారు చెప్పిరి.

సైనికి గూఢచారులు

బెంగాలులో 9 మంది సైనికగూఢచారులు కలరనియు, వారికి ప్రభుత్వమువారు 44,07 రూపాయలు ఖర్చుపెట్టుచుండిరని ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు బెంగాల్ ఎసెంబ్లీలో హోం శాఖామంత్రి సర్ నాజిముద్దీన్‌గారు చెప్పిరి. వీరు పోలీసు గూఢచారులపనిచేయుచుయు సివిల్ మిలిటరీ అధికారు లిరువురకు తోడ్పడుటయు, పాఠశాలలలో నిర్మాణకార్యక్రమముచేయుటయు వీరి పనులని ఆయన చెప్పెను.

మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు బెంగాలులో 60,000 ప్రాథమికపాఠశాలలుండెనని ప్రధాని చెప్పెను. (అ. ప్రె.)

మహాత్ముని వద్దకు ఖరే పక్షమువారి రాయబారము

175 మంది యువకులు నాగపూరినుండి బయలుదేరుట

నేడు రెండుగంటలకు సమావేశము

నాగపూరు, ఆగస్టు 21:—

నేగోనులో గాంధిమహాత్ముని దర్శించి, డా॥ ఖేరుగారి విషయమై కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు గావించి యుండిన తీర్మానమునకు అసమ్మతి తెలుపుటకు నేడు 175 మంది యువకులు ప్యాసెంజరు బండిలో వార్ధాకు బయలు దేరిరి. వారు రెండు త్రివర్ణ జాతీయ పతాకములు పట్టుకొని వెళ్లిరి. నగరమునుండి స్టేషనుకు వారు ఊరేగింపుతో డా॥ ఖేరుకు జై యని కేకలు వేయుచు వెళ్లిరి. వారివెంట పోలీసులు నడిచిరి. స్టేషనువద్ద జిల్లా అధికారులుండిరి. స్టేషనులో పోలీసులు ప్రత్యేక యేర్పాటులు గావించిరి. వీరిని సాగనంపుటకు స్టేషనువద్ద చాల మంది ప్రజలు సమిగూడి యుండిరి.

యువకులు వార్ధాచేరుట

వార్ధా, ఆగస్టు 21:—

10 మంది కాంకీ వస్త్రధారులగు పోలీసులు నేడు ఉదయము యిచ్చటికివచ్చి అక్రమము లేమియు లేకుండ చూచుటకై సేగోనుకెళ్లిరి. యువకులు యిప్పుడే నాగపూరునుండి వార్ధావచ్చిరి. వీరిని కనిపెట్టియుండుటకు జిల్లా మేజిస్ట్రేటు పోలీసు సూపరింటెండెంటు సేగోను వెళ్లుచున్నారు. వీరు కాలినడకను వార్ధానుంచి సేగోనుకు బయలుదేరివెళ్లిరి. మధ్యాహ్నము 2 గంటలకు మహాత్ముడు వీరితో మాట్లాడును. డా॥ ఖేరునివిషయమై కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు గావించినతీర్మానమును విచారించుటకు బహిరంగసభగూడ యేర్పాటుచేయబడుచున్నది. (అ. ప్రె.)

హిందులుసంస్థానమున ప్రజలకు సౌకర్యములు

కటకు, ఆగస్టు 2:—

ఉత్కళమునందలి హిందులుసంస్థానమునందలి ప్రజలు తమ యిబ్బందులను తెలుపుచు సంస్థానాధిపతికి ఒక విజ్ఞప్తి నిపంపిరి. తరువాత ప్రజాప్రతినిధులు రాజుగారిని సందర్శించిరి. "రాజకుటుంబమునకు సంబంధించిన ఉత్సవములలో ప్రజలు కానుకలనియ్యవలెనను నిర్బంధము తొలగింపబడెను. ప్రజలకు పౌరసత్వపుహక్కులన్నియును యియ్యబడెను. ఇరడ్లుకట్టుకొనుటకును వ్యవసాయపుపనిముట్లను తయారుచేయుటకును అడవులపున్ను నియ్య నక్కరలేకుండ ప్రజలు అడవులలోనుండి కట్టెలను తీసుకొని వెళ్లుటకు అనుమతి యియ్యబడెను. కిరసనాయిలువీధను ఉప్పువీధను పన్ను రద్దు చేయబడెను. అడవులచట్టములు పశువుల మేతరుసుము మున్నగునివిషయములనుగూర్చి మరియొక సభలో నాలోచింపబడును. సంస్థానమువారి నిబంధనలు దేశభాషలలో ముద్రింపబడి ప్రజల కందజేయబడును." అని సభలో రాజుగారు ప్రకటించిరి.

మెడికలుస్కూలువిద్యార్థుల సమ్మెకట్టు ముగియుట

మెడికలుస్కూలు విద్యార్థుల యిబ్బందులను గూర్చి దొరతనమువారు వెంటనే ఆలోచించెదరని పా. కార్యదర్శి రాజకృష్ణబోసుగారు తెలిపినందున విద్యార్థులు సమ్మెకట్టునూచాలించిరి. 16వ తేదీని సమ్మెకట్టు ప్రారంభమైనది. నేడు హాస్టలువద్దనుండి పోలీసువారు వెడలిపోయిరి. (అ. ప్రె.)

శ్రీమతి విజయలక్ష్మిగారు

యూరపువెళ్ళుటగూర్చి ప్రభుత్వప్రకటన

లక్నో, ఆగస్టు 2:—

సం॥ రా॥ స్థానిక స్వపరిపాలనాశాఖామంత్రి శ్రీమతి విజయలక్ష్మిగారి ఆరోగ్యము సరిగాలేనందున వైద్యులసలహాప్రకారము ఆమె చికిత్సనిమిత్తము విమానమునవిరవ ఈనెల 18వ తేదీమధ్యాహ్నము ఇండియానుండి యూరపుకు బయలుదేరును. ఆమె రెండునెలలో మరల యిండియాకు రాగలదు. ఆమె మరలవచ్చువరకు నురిని న్యూ హెరసాలలశాఖా మంత్రి రఫీఅహమ్మదు కిద్వాయీగారు స్థానికస్వపరిపాలనశాఖా మంత్రిగాను పనిచేయుచుందురు. రాకపోకల శాఖామంత్రి హఫీజుమహమదు ఇబ్రహీంగారు వైద్య-ఆరోగ్య శాఖామంత్రిగా పనిచేసెదరు." అని సం॥ రా॥ దొరతనమువారు ప్రకటించిరి. (అ. ప్రె.)

యం. యన్. రాయిగారింట్లో దొంగతనం

జీరాహ్యామ, ఆగస్టు 20.—

నిన్నరాత్రి యం. యన్. రాయిగారింట్లో దొంగలుపడి 350 రూపాయలు ముఖ్యమైన కాగితాలు, పెంటెనుపెన్ను ఒక పాసుపోర్టు యెత్తుకపోయిరి. పోలీసువారు విచారణ జేయుచున్నారు. (అ. ప్రె. స్పె.)

చేమగ్గముల నేతగాండ్లను సంరక్షించేది ఎలాగా?

ఉత్కళప్రభుత్వంవారికి అభినందనాలు

గాంధిమహాత్ముని వ్యాసం

"చేమగ్గముల నేతగాండ్రను సంరక్షించుటం ఎలాగు?" అనే శీర్షికను గాంధిమహాత్ముడు యీవారం 'హరిజన్' పత్రికలో ఈవిధంగా వ్రాస్తున్నారు:—

"చేతిమగ్గముల నేతపరిశ్రమ మిల్లుపోటీకి తట్టుకొని నిలువకలిగింది అనేమాట కొంతవరకే సత్యం. మూడు 25 ఏండ్లక్రిందట చేమగ్గాలు ఎన్నుండేవో, అందులో సగభాగమైనా యిప్పుడులేవు. మగ్గాలకు కావలసినదారం యావత్తు రాటాలమీదనే తయారైనకోజు లూహప్పుడుండేది. మిల్లులు స్థాపింపబడినతరువాత, రాటాలు పూర్తిగ నశించినవి. ఎందుచేతనంటే రాట్నంమీద నూలువడకటంవల్ల మనికివచ్చేఆదాయం అత్యల్పం కనుకనూ, పైగా అది రోజుయావత్తు చేయవలసిన పని కూడా కాకపోవుటంచేతనూ. చేమగ్గం అలాంటిది కాదు; సంవత్సరమంతా చేతినిండా పనివుండేదిన్నీ, జీవనోపాధికి చాలినంత గడించుకోటానికి దోవచూపించేది కాబట్టి చేమగ్గం మిల్లుపోటీని ఎదిర్చి, నిలవకలిగింది. నూలుమరలు దేశంలోకి రావటంతోటే, నేతకాడు మరల నూలుమీద ఆధారపడసాగాడు. మరల నూలు రాటపునూలు కంటె గట్టిగాను, హెచ్చుతళ్లులులేకుండా సమంగావుంటుంది కాబట్టి మరల నూలే గిట్టుబాటుగ వుండనుకున్నాడు. ఏకారణంచేతనైనా మిల్లులు తనకు నూలును సరఫరాచేయలేకపోతే, తనస్థితి కేవలం నిస్సహాయం అవుతుందని అతడు దర్శించనైనా వూహించలేదు. గ్రామాల్లో రాటపునూలు మాదిరిగాలేకుండా, మిల్లుదారుడు తననూలు చెలఎప్పటికప్పుడు నిర్ణయించేవాడు. క్రమక్రమంగా, నగిషీలులేని నిరాడంబరమైన ఖద్దరు నడ్డనే నేచేమగ్గపునేతకాడు మిల్లుపోటీకి తట్టుకోలేక చివరకదృశ్యమైనాడు. ఇటీవల కొలదిసంవత్సరాలనించీ నగిషీసడ్డను తయారుచేసే నేతకానికి మిల్లులుచెబ్బతనలుతూవచ్చింది. ఐతే, ప్రజాభిరుచిమాత్రం నెమ్మదిగా అయినప్పటికీ, తప్పకుండా మారుతున్నది. గ్రామాల్లోవుండే నేతగాండ్రు నేనే బట్టలరకాలన్నిటికీ, మిల్లులు నక్కల్ను తయారుచేయలేకపోయినా, కొత్తకొత్తరకాలను సృష్టించి, నిపుణమైన ప్రకటనలవల్ల జనాన్ని ఎక్కువగా ఆకర్షించవచ్చు. అందుచేత, ఉత్కళదేశంలోని పేలకొలది నేతగాండ్రు తమసడ్డలు కొనేవారులేక వూరికపడివున్నారు. అహమదాబాదుసగరుసూడా చేనేతగాండ్రకు గొప్ప కేంద్రస్థానం. అక్కడ కూడా యిదేమాదిరి చిక్కు ఏర్పడ్డట్టు నాకు యిటీవలనే తెలియవచ్చింది. వీరందరికీ నేనిచ్చిన సలహా యేమంటే, యీనేత పనివాండ్లంతా తమతమ కుటుంబాల్లో నూలువడకటం, యేకులుచేయటం ప్రవేశపెట్టేట్టయితే, మిల్లునూలుమీద యెంతమాత్రము ఆధారపడనక్కరలేదు. అఖిల భారత తంతుకారకసంఘంవారి సహాయంకూడా తప్పక వారికి లభిస్తుంది. ఈనేతకాండ్రు కొంత సమయం నూలువడకటానికి వినియోగించిన హేతువుచేత, పూర్వంగాగా అంత యెక్కువ సంపాదించుకోలేకపోవచ్చు. కాని అ. భా. తంతుకారకసంఘమువారు వెనకటిలాగా కాకుండా ప్రస్తుతం గంటకు అణాపైన అరకానీచొప్పున నూలు వడికేవారికి చెల్లిస్తున్నారు. కాబట్టి నేతగాండ్ల ఆదాయం పడిపోతుంది అనుకోటానికి వీలులేదు. యేడు యెలా అయినప్పటికీ, చివరకు ఉపయోగపడుతుంది అనుకోటం మేలుకాదా?

నేలకాడు తన కుటుంబములో, వడకటకును, యేకులు చేయుటకు ప్రవేశపెట్టదలచుకుంటే, అతనికి పెట్టుబడి ఆట్టే అక్కరలేదు. రాటం అతనికి వుండనేవుంది. దాన్ని కొంచెం కొత్త ఫక్కాని మరమ్మతుచేయించుకోవాలి. యేకులు చేయటానికి మాత్రం కొన్ని అణాలు పెట్టి ఒక బద్ద కొనుకుంటే చాలు.

ఉత్కళ ప్రభుత్వంవారు తమ సైన్యాలకు మిల్లునూలును పూర్తిగ నిషేధిస్తున్నట్టున్నూ, ప్రభుత్వానికి కావలసిన గుడ్డయావత్తు ఖద్దరే తీస్తున్నట్టు నాకు తెలియవచ్చింది. కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమం అనుసరించినందుకు ఉత్కళ ప్రభుత్వం వారికి నా అభినందనాలు. నే నా విషయము చెప్పలేను.

నేతగాండ్రు కుటుంబాల్లోనే వడుకుట, ఏకులు చేయుటలు ప్రవేశపెట్టినట్టయితే నూలు తయారవటం చాలాసులభమైన పని అని ప్రచారకులందరూ తెలిసికోదగినవిషయం. ఈ విధానం అవలంబించటంచేత, క్రొత్తగా గ్రామస్థులను నిపుణులైన నూలు వడికేవారుగ తయారుచేసేదానికంటె చౌకగా ఖద్దరును అమ్మవచ్చునుకూడా. ప్రతి గ్రామంలోను నూలు వడకటం ప్రవేశపెట్టవలసి వుంటుంది. నిశ్చయమే. అ. భా. తం. సంఘం యొక్క లక్ష్యం అదే. ఆ యాశయం నెరవేరేవరకు చేమగ్గముల నేతగాండ్రను ఉపేక్షింపనక్కరలేదు.

మహ్మద్ యాకూబ్‌గారికి క్రొత్తపదవి

సిమ్లా, ఆగస్టు 21.—

రెండుమాట్లు తాత్కాలికంగా వాణిజ్య శాఖాంగ కార్యదర్శిగా పనిచేసిన మహమ్మద్ యాకూబ్‌గారిని కైబ్లేవ్వాజ్ సలహా కమిటీఅధ్యక్షులుగా చేసినట్లు కనబడుచున్నది.

బుద్ధుని శాంతిసందేశానికి అర్థం ఇదేనా?

మానవుల వ్యాపారాల్లో ఋజువర్తనను మించిందిలేదు

మనదేశస్థులహక్కులను ప్రభుత్వంరక్షిస్తుందిఅనుకోటంభ్రమ

బర్మా అల్లరులమూలకారణం

గాంధిమహాత్ముడు

గాంధిమహాత్ముడికి ఈవిధంగా ఒక తంతివార్తవచ్చింది:—

"బర్మాలోజరిగిన అల్లరులనుగురించి మీరు ఇంతకంటె ఎక్కువశ్రద్ధ చూపించాలి. (బర్మా) ప్రభుత్వంవారు తెలియచేసిన సంగతు లెలావున్నప్పటికీ, నేను విమానంలో రంగూను విడిచివచ్చేవరకు, అనగా 10 వ తేదివరకు శాంతి అనేది ఏర్పడలేదు. బర్మాలో భారతీయులు చాలా ఆందోళన చెందివున్నారు. మీరుబోధించిన అహింసనే వారవలంబించారు. విపరీతమైన బాధలనుభవించారు. వెంటనే ఏదైనా గట్టి ప్రయత్నం చేయాలి." అని మహాత్ముడిలేఖంగా వ్రాస్తున్నాడు:—

"రంగూన్‌నుంచి నాకు తంతివార్త వచ్చిన వెంటనే నేనప్పటిలో చేయదగినపని అంతమాత్రమే. అప్పటికి నాకు అల్లరులనుగురించి పూర్తి వివరాలుకూడా తెలియవు. బర్మాదేశస్థులు ఎందుచేత ఇంతటి ఆగ్రహోదేశులైనారో ఆ కారణాలన్నీ వివరంగా ఇప్పుడునాకు అందచేయబడినవి. కొంతకాలం క్రిందట ఒక బర్మాదేశస్థుడు యిస్లాంమతవిరుద్ధంగా వ్రాశెనట. బౌద్ధమతాన్ని వదిలిపెట్టి, కొత్తగా యిస్లాంమతాన్ని స్వీకరించిన మరొకరు ఆలోగన వ్రాసిన యిస్లాంమత దూషణను ఖండిస్తూనూ, బౌద్ధమతాన్ని దూషిస్తూ వ్రాసెనట. ఈఖండన వ్రాయటంలో భారతీయుల కెవ్వరికీ యేవిధమైన సంబంధములేదు. ఈఖండన వెంటనే ప్రజలదృష్టి నాకర్షించలేదు. కాని, బర్మాదేశస్థుల పత్రికలు తీవ్రంగా దాన్ని విమర్శించి, తమ మతస్థులను రెచ్చగొట్టినవి. చివరకు కలిగిన ఫలితమేమంటే, అనేక నిరపరాధుల అమూల్యమైన ప్రాణములు అమానుషత్వానికి బలి అయినవి. లక్షలు, కోట్లు విలువగల ఆస్తి నష్టమయిందట. ఈనష్టం కేవలం బర్మారంగూనుకు మాత్రమే చెందినది కాదు. భారతీయులు నివసించే ప్రదేశాలు అంతటా ఇనిప్రాకింది.

నా విలేఖరి అన్నట్టుగా "భారతీయులు" (నా) అహింసనే అవలంబించి నట్టయితే వారు అనుభవించవలసిన దానికంటె తక్కువ బాధనే అనుభవించారని చెప్పవలెను. అహింసకు పరిమితి అనేది లేదు. ఒక మోతాదుమందుతో గుణం కన్పించకపోతే, ఇంకా ఎక్కువ పుచ్చుకోవలసి వుంటుంది. ఈ దౌషధం దివ్యమైనది. తురాయియుడి లాంటిది. దీనికి తిరుగు లేనేలేదు. కాని, దీనిని నా అహింస అని ఎందుకనవలెను. "మా చాపయ్యా, నీవు చెప్పినమందు నిరుపయోగమైంది" అని మర్యాదగా నన్ను ఎత్తిపొడవటు మేమో ఈ తంతి. ఈ సందర్భంలో సంగతమైన ప్రశ్న ఏమంటే, దౌర్జన్య రాహిత్యం శక్తివంతమైన సాధనం అని విశ్వసించి అవలంబించారా లేక దౌర్జన్యరహితంగా వుండకచేసే దేమిలేకపోవటంగా ప్రవర్తించారా? విలేఖరినుంచి ఈప్రశ్నకు సమాధానంకోసం నేను కనిపెట్టుకుని వుండ నక్కరలేదు. పత్రికల్లో వ్రాసింది నమ్మినట్టయితే, భారతీయులు పూర్తిగ అహింసను అవలంబించలేదని తెలుస్తుంది. విశ్వాసం వుండటంవల్లనైతేనేమి, గత్యంతరం లేకపోవటంచేతనైతేనేమి భారతీయులలో చాలామంది అహింసావలంబకులుగ వుండిపోయిరని నమ్ముతున్నాను.

ముందుసంగ తేమిటి?

అదెల్లావున్నా, ప్రస్తుతం మనం యోచించవలసింది "ముందుసంగ తేమిటి" అని విచారణంటూ ఏదో కొంతతంకు జరగవచ్చు. నష్టపడినవారికి ఏదో కొంత నష్టపరిహారంకూడా యివ్వవచ్చు. అవి లేదా అల్లరికి తక్షణ కారణగూతులైనవారు చిక్కకపోయినా, వారివల్ల మోసపోయిన కొందరుదోషుల కేదో కొన్నిశిక్షలు విధింపబడవచ్చు. ఈకర్మకాండలో నా కేమీ శ్రద్ధగాని, ఆసక్తిగాని లేదు.

పీటివల్ల ఇకముం ముట్టిన జరగబోవే అగ్రహమేమీ చేయరుదు.

ప్రభుత్వం ఏమీచేయలేదు:

బర్మాదేశస్థుల చలవవల్ల, వారిదాక్షిణ్యాన బర్మాలో నివసిస్తున్నామనేసంగతి బర్మాభారతీయులు తెలుసుకోవాలి. తమకుసంరక్షణ యివ్వగలప్రభుత్వం భారతదేశంలో లేదని నమ్మరాదు. ప్రపంచంలో ఇతరచోట్ల ఏంజరుగుతున్నదో మన కండ్లకు కన్పిస్తూనేవున్నదే; అందుకు మనం ఆశ్చర్యపడవలసిందిలేదూ ఏమీ లేదు. ఏదేశంగాని, ఏజాతిగాని ఆదేశంలో నివసించేభారతీయులను నిందించిన లేక బాధించిన హేతువు చేత ఇంగ్లండు అట్టిదేశంతో పోట్లాటం పెట్టుకోదు; యుద్ధానికిపోదు. విజ్ఞప్తులుచేసుకోవచ్చు, చేస్తుందిలేదూనూ; ఆ విజ్ఞప్తులు మనకుపాక్షికమైనవే కావచ్చు; చాలాసూటుగా "ఇలాంటిదేమీ సహించం" అని వ్రాయవచ్చునూనూ. కాని, అంతటితోనే ఆగిపోతుంది. ఇక, బర్మా అల్లరులలాంటి సంఘటనలవిషయంలో భారతప్రభుత్వం చేయగల కొంచెం ఎక్కువ తక్కువగా ప్రాముఖ్యం అని చెప్పవచ్చు. బర్మాదాకా పోవటం ఎందుకు? మనదేశంలోనే అల్లరులు సంభవించి నప్పుడు భారతప్రభుత్వం ఏంచేస్తున్నది? అల్లరులు ఆగిన తర్వాత ప్రభుత్వం చేయగలిగేదేమీలేదు. ఏదైనాచేసేదివుంటే,అల్లరులు జరిగే టప్పుడు వాటిని అణచటానికి ప్రయత్నించవచ్చు. కాంగ్రెసుపరిపాలనవుంటే రాష్ట్రాలలో అల్లరులు సంభవించితరువాత కాంగ్రెసు ప్రభుత్వాలైనా ఏంచేయగలిగినవి? ఎవరికో సక్రమంగా తప్పితే బాధితులందరికి సహాయంకలగటంలేదు. అక్కడి స్థితే ఇలావున్నది. బర్మాదేశంలో ఎంతవఱకు సాధ్యమో నే నే మ చెప్పలేను.

పరస్పర సమానం:

అత్యంత అశాశ్వతమైన ఈ జీవితంలో శాశ్వతత్వం ఎంతవరకు సాధ్యమో అంతవరకు శాశ్వతమైనశాంతి సంస్థాపన అనేదే నాకు కావలసిన విషయం. ఒకసారి మతవిద్వేషం అనేది ప్రజల మనస్సుల్లో రెచ్చగొట్టబడితే, ఆ సంఘములవారు దానిని తుదముట్టించటానికి సమగ్రమైన ప్రయత్నాలు చేస్తేనేతప్ప నూటిమాటికి అది తప్పక చెలరేగి తీరుతుంది. పరస్పర మతసౌహార్దము ముఖ్య సాధనాల్లో వొకటి, బర్మాలోని బౌద్ధులకు ఇస్లాంమతం అంటేనూ, మహమ్మదీయులకు బౌద్ధమతం అంటేనూ పరస్పరం గౌరవాదరణలు లేకపోతే, ఈ ద్వేషదీజాలు వున్నట్టే. మన మిప్పుడు చూచిన అమానుషము, ఘాతుకస్వరూపం దాల్చటానికి ఆ విషబీజాలను ఎక్కువ నీరుపోసి పెంచవలసిన పనిలేదు. కాబట్టి, ఈగొప్ప మతాలవారు భయభక్తులతో అన్యోన్యత అలవరచుకోవాలి అని నా విన్నపం.

నాకుగల భయమేమిటంటే, బహుశా ఆర్థిక కారణాలనుబట్టి, భారతీయులకు ప్రతికూలమైన భావమొకటి ఏర్పడివుండవచ్చు. బహుశా అదే ఈ అల్లరులకు మూలకారణమని నా వూహ. ఎందుచేతనంటే, మహమ్మదీయులు ఎక్కువగా నష్టపడినప్పటికీ, ఈ అల్లరుల్లో హిందువులు కూడా చాలామంది బర్మీయుల ద్వేషానికి గురికాకపోలేదు. అందుచేత, బర్మాలోవుండే భారతీయులంతా బర్మావారితో తాము చేసే వ్యవహారం యావత్తు న్యాయంగాను, నిర్దుష్టంగాను వుండేట్టుగ జాగ్రత్త వహించాలి. వ్యాపారంలో ఏదిచేసినా తప్పలేదనీ, శేరగాడు ఏమీ తెలియనివాడైతే అతనివద్ద ఎంత జేబు పుచ్చుకున్నప్పటికి కూడా వర్తకుడు నైతికదోషానికి పాలుగాడనీ కొందరి భావం. అలాంటి వ్యాపారపరిస్థితులవల్ల సామరస్యం తప్పకుండా కెడుతుంది. మనం ఏదేశానికి వెళ్లినా, బ్రిటిషువారు మనదేశం ఆక్రమించటానికి పూర్వం కూడా, మనం ఏదేశంలో నివసించామో, ఎవరితోనైతే వ్యాపారం జేశామో వాళ్లమంచిని సంపాదించుకొని, దాని నాధారంగా చేసుకొని వ్యవహరించ కలిగితిమి. బొంబాయిలోగాని, ఏడెన్‌లోగాని, జాంజిబార్‌లోగాని, దేశాలతో మనకున్న సంబంధం అలాంటిది.

ఐతే, కాలంమారింది. ప్రపంచంలో అంతటా ప్రజలు తమతమ హక్కులు తెలుసుకున్నారు. ఇతర దేశాల్లో విదేశాలనుంచి వలసవచ్చినవారు లక్ష్యం లేకుండా అక్షేపణీయమైన పనులు అనేకం చేసేవారు. ఇప్పుడు అలాచేయలేరు. కాబట్టి మన్నికి మందుతోను, విషవాయువులతోను బలపరచుకో గలవారికి తప్ప, ప్రస్తుతం నిష్కపట వర్తనంవల్ల కలిగేంతటి ప్రయోజనం ఇదివర కెప్పుడూ కలిగేదికాదు. ఆ విషవాయువులతో శత్రువు నుంచి రక్షించుకొని, భారతవర్షం స్వతంత్ర జాతిగా ప్రతిష్ఠాపనలోను, ఏదేశం వెళ్లినప్పటికీ, శాంతినే తన ప్రధానసూత్రంగా పెట్టుకున్నట్టయితే, సమస్త వ్యవహారాల్లోను అతిశయమైన నిష్కాపట్యాన్ని రుజువర్తనాన్ని అలవరచుకోవాలి.

బర్మావారికోకమాట

బర్మామిత్రులకు కడ కొకమాట. కొంతకాలం క్రితం నేను బర్మా వెళ్లినప్పుడు, బర్మా బౌద్ధమతప్రచారకులు తమ సభకు నన్ను ఆహ్వానించి వారిపై గోడా నీకను కున్నారపత్రం యిచ్చినన్ను గౌరవించారు. నన్నుగూడా తమతోబాటు ఒక బౌద్ధుణ్ణిగా వారు చెప్పుకొని, నాసట్లు ప్రేమపూర్వకంగా వారు. అటువంటి స్థితిలో, స్త్రీపురుషు భేదంగాని పాటించుచుండగ, సదరుసూచనస్త్రంతో, ఎన్నడుగాని ఏ విధమైన సంబంధమూ వుండజాలనివారి నాసేనలపైని సగగాని శిక్షవధ చేసిన విషాదవార్తవిని చేరంతో నొచ్చుకున్నాను. ఇట్టి దేవుడంటే దేవస్థానంలో భక్తిప్రపత్తులుగలవాణ్ణి. శాంతిబోధచేసిన బుద్ధుడోక్తర పుణ్యస్థలాల్లో ఆతడొకడు. బుద్ధుని సందేశం ప్రేమ దయ దేశం. బుద్ధునిమరణం [illegible] చెప్పకనే

(6 వ పేజీ చూడుడు)

బీహారునవాకార పునర్నిర్మాణ సంఘము

ప్రారంభసమావేశ నిర్ణయములు

సహకారబ్యాంకులవిషయమున ఋణముల సద్వినియోగము

పాట్నా, ఆగస్టు 19:—

బీహారురాష్ట్రంలో సహకారోద్యమం దయనీయస్థితిలో ఉండటంవల్ల దానిని యథార్థితికి లేచ్చేందుకు యోచించటానికి ప్రభుత్వంనియమించిన కమిటి ఇవ్వాళ మొట్టమొదటిసారి సమావేశమైనది.

కమిటీతీర్మానములు

ప్రభుత్వంవారి సహకారశాఖయొక్క ఉద్యోగులు, ప్రతి సహకారబ్యాంకును గురించి వివరాలు, తయారుచేయ్యాలని, అనధికారదండ్రయైన సహకార ఘనశేషము, రాష్ట్రంనెత్తుంమీద సహకారబ్యాంకుల పరిస్థితులను గురించి నివేదిక తయారుచెయ్యాలనీ, ఈ రెండువిచారణలు పూర్తియైనతరువాత మరల సమావేశమై వచ్చలు సాగించటానికి కమిటీ నిశ్చయించింది. వివిధాలు ఫలితాలయాలంగా రాష్ట్రంలో సహకారోద్యమం నడపటానికి పెత్తం ఎంతమొత్తం పట్టుకుంటి అని లెక్కలు వ్యయటానికి కమిటీకి వీలవుతుంది.

కొట్టివేయవలసిన బాకీలవిషయం

20 సంవత్సరాలకూడా గడువు ఋణతీర్చలేదనేసాకే, అట్టిదభ్యనిఋణాన్ని లెక్కించాలి. కొట్టివేయవలసిన ఇతరబాకీలు, ప్రతిబాకీదారుని ఆర్థికతాసూత్రము, మూలధనంయొక్క పరిమితిని బట్టి నిర్ణయించవలసిందే.

ఋణములనద్వినియోగము

సహకారబ్యాంకుల విషయమున ఋణములను రాజీమార్గంగా పరిష్కారం చెయ్యటానికి ఎట్టి చర్యలు తీసుకోవాలని ప్రతిబ్యాంకువిషయమునూ పరిశీలించి వీనకు సిఫారసు చెయ్యటానికి మరొక కమిటీని ఈ కమిటీ నియమించింది.

సహకార బ్యాంకులయొక్క తగాదాలను ఎక్కువ సులభంగా పరిష్కరించటానికి కమిటీ నిశ్చయించింది.

రాజకోట సత్యాగ్రహమువలన అనుకూలఫలితము

రాజకోట, ఆగస్టు 21:—

"శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భమున గత 5 రోజులక్రిందట నేర్పడిన శాంతిబట్టి సభలు నిషేధము తొలగింపబడెను. కేసులు రద్దు చేయబడును. అరెస్టుచేయబడిన 26 మందిని ఎట్టి షరతులను కోరకుండ వదలవలెనని ఉత్తరవు చేయబడెను" అని రాజకోట సంస్థానాధిపతి నిన్నరాత్రి ఒక అధికారప్రకటన చేశెను. నేడు బహిరంగసభ జరిగెనది. 20.00 మంది సభకు వచ్చిరి. రాజకోట వర్తకులు సత్యాగ్రహం చేయుచు సలుపుచున్నారు. ఒకవారాష్ట్రమంతా ఉత్సవములకు జూనపు అంగడులపట్ల పికెటింగు చేయుటకు చాలమంది ఊరేగింపుతో నడచికి వెళ్లిరి. (అ. ప్రె.)

"వందేమాతరం"

లక్నో విద్యార్థులలో విభేదములు

లక్నో, ఆగస్టు 20.—

లక్నో విద్యార్థి మహాసభ అధ్యక్షులున్నేవారలర ప

ఉత్తరహిందూస్థానమున వరదల సంక్షోభము

సంయుక్తరాష్ట్రములలో 350 గ్రామములు కొట్టుకొని పోవుట

ఏనుగులుగూడ నదులలో కొట్టుకొని పోవుట

పదిహేనువేలమంది ఇళ్లనువదలిపోవుట, 100 కి 95 ఇళ్లవంతున ఇళ్లు కూలుట

రాష్ట్రీయ కాంగ్రెసుసంఘమువారు 3500 రూపాయల నిచ్చుట

అలహాబాదు, ఆగస్టు 20:—

ఘాగ్రా, కువానో, కటనహియా ఈ మూడునదులును యేకకాలమున పొంగుట వలన యీ మూడునదులకును మధ్యను 200 చదరపుమైళ్లి వైశాల్యముగల ప్రదేశమునందున 350 గ్రామములు కొట్టుకొనిపోయినవి.

15000 మంది తమగృహములను వదలిపోయిరి. 100 కి 95 వంతున యిళ్ళు కూలినవి.

ప్రజలను కాపాడుటకు 15 కేంద్రములేర్పరుపబడెను. సబుడివిజను ఆఫీసు ఉద్యోగులును తాలూకా ఆఫీసు ఉద్యోగులును ప్రజలకు సహాయము చేయుచున్నారు.

హరిలబాదుతాలూకాలో 5000మందికి చాల నష్టముకలిగినది.

మూడు ఏనుగులు నదిలోకొట్టుకొనిపోయినవి.

బస్తీతాలూకాలో 500గ్రామములకు నష్టము కలిగినది. 6000 మందిని సహాయసంఘములవారు కాపాడిరి.

హర్దోయీతాలూకాలో 60 గ్రామములకు నష్టముకలిగినది.

మొత్తము 210 చదరపుమైళ్లు వైశాల్యముగల ప్రదేశమంతయును జలమయముగానున్నది. సహాయసంఘములవారు 8000 మందిని కాపాడిరి. పదిగంటలలో వారికి భోజనములను పెట్టిరి.

ఈ సెంటరులలో స్త్రీలు ప్రసవించుట, ప్రజల కష్టములు మున్నగువాటిని గూర్చినవార్తలు విస్తారముగావచ్చినవి. వర్కరులు వీరి కందరికిని సహాయము చేయుచున్నారు. మనుష్య లెవరును చనిపోయినట్లు తెలియలేదు.

బన్సీ - దుమరియాగంజి తాలూకాలలో 200 గ్రామములకు నష్టము కలిగినది. 2000 మందిని వర్కరులనుకాపాడిరి. పశువులకు గడ్డి బొత్తిగా లభించుటలేదు. దొరలినవారు తమఅడవులలో నుండి ఆరువేలమణుగులగడ్డిని ఉచితముగా నియ్యవలెను. పంటలు పూర్తిగా పోయినవి. అని బస్తీ పట్టణమునందలి విలేఖరి టెలిగ్రాపత్రికకు వ్రాసెను.

బహరియాకులో అత్యధికమగు నష్టముకలిగినది. ప్రజలకు సహాయము చేయుటకు ధనము కావలెను. వారు చాల కష్టపడుచున్నారు.

బండాహాతాలూకాలో 50000 మంది ప్రజలకు నిలచుటకు నీడలేకుండనున్నది. 60 గ్రామములు కొట్టుకొనిపోయినవి. ప్రజలు తిండిలేక మాడిపోవుచున్నారు అని సేవాసమితి కార్యదర్శి వ్రాసెను.

"ఖైరలోను లక్నీమ్పూరులోను వరద తగ్గుచున్నది. నిఘసనుతాలూకాలో రైలుబద్దల పరిగా నడుచుచున్నవి. కొన్నిపత్రికలలో ప్రకటింపబడినవార్తలు సరియైనవికావు. మూడు గ్రామములలో కలరా చాలపెచ్చుగానున్నది. మొత్తము మీద కలరా తగ్గుచున్నది. బాన్సీజిల్లాలో 210 మందియును సారడోయి జిల్లాలో 103 మందియును దీనివలన మృతినొందిరి. ఆగష్టునెల 1 వ తేదీతో నంతమైనవారమున కలరావలన యీ రాష్ట్రములో 671 మంది చనిపోయిరి" అని దొరతనమువారు ప్రకటించిరి.

రాష్ట్రీయ కాంగ్రెసుసంఘము వారు 3500 రూపాయల నిచ్చిరి. ఇంకను చాలధనము కావలెను. రాష్ట్రీయకాంగ్రెసుసంఘాధ్యక్షుడు సహాయముకొరకు విజ్ఞప్తిని ప్రకటించెను.

బీహారులో వరదలు

—(o)—

శరణుజిల్లాలో వరద యింకను తగ్గలేదు. చాల సహాయసంఘములవారు ప్రజలకు సహాయముచేయుచున్నారు. కోటిన్నరతులకు విత్తనములనిచ్చుచున్నారు బయిరాకును గడ్రాకును మధ్య జైళ్లింటను నడుచుటలేదు.

సదరు డివిజనులో ఒకపడవ ఛండలుగ్రామమునకు వెళ్లుచు మునిగిపోయినది. అందువలన యేడుగురు చనిపోయిరి. కొన్నిశవములు కనబడినవి.

పతేల్పూరులో పరిడెంకపడవ మునిగినది. అందువలన ఫీంచెను పుర్చుకొనిన గుజ్జి మునిగిపోయెను.

సలీనప్రాంతమున అయిదు గ్రామములు పూర్తిగాను 26 గ్రామములు కొంతవరకును మునిగినవి.

దరుబిప్రాంతమున 11 గ్రామములు పూర్తిగాను 51 గ్రామములు కొంతవరకును మునిగినవి.

రఘునాథపూరుప్రాంతమున 52 గ్రామములు పూర్తిగాను 21 గ్రామములు కొంతవరకును మునిగినవి.

సిద్ధపుప్రాంతమున 71 గ్రామములకు నష్టము కలిగినది. నాలుగు గ్రామములలోను పెక్కు వందలయిళ్లు కూలినవి.

సదరు డివిజనులో సహాయకేంద్రము లేర్పరుపబడెను.

ఈనెల 18-వ తేదీవరకు ముగ్గురు చనిపోయిరి వీరిలో నొకవ్యక్తి యిల్లుపడుటవలన చనిపోయెను అని పాట్నానుండి తంతివార్త వచ్చినది.

బెంగాలులో వరదలు

ఈనెల 19-వ తేదీని కలకత్తాలో రైటర్సు బిల్డింగులో రివిన్యూమంత్రి అధ్యక్షతక్రింద సభ జరిగినది. డిక్కా డివిజనుకమీషనరును ఆడివిజనులోని జిల్లాకలక్టరు లందరును పురిపెక్కుమందియును సభకు వచ్చిరి. అన్నిరాజకీయపక్షములవారును జాతిమతవివక్షత లేకుండ ప్రజలందరును శక్తివంచనలేకుండ వరదలనిధికి ధన మొసంగవలెనని విజ్ఞప్తిని ప్రకటించునట్లు నిశ్చయింపబడెను. నిరుద్యోగులకు ఉద్యోగులు బదుళ్ల నియ్యవలెను అని నిశ్చయింపబడెను. డిక్కాడివిజను ప్రజలనుగూర్చి మాత్రమే సభలో చాలోచింపబడెను.

వరదనీరు యింకను హెచ్చుచునే యున్నది. ఈ యేడు వచ్చినంత హెచ్చుగా వరద యిరవై సంవత్సరములు కాలేదు. భాగీరథినదిగట్టుకు ఇరిగే మనుషులాపాయ మరామత్తు చేయుచున్నారు. ఈ గట్టు తెగనచో మూర్షిదాబాదు, జెస్సోరు, నదియా జిల్లాలు మూడును వరదవలన చాల నష్టపడును. అధికారులును ప్రజలును కలసి ప్రజలకు సహాయము చేయుచున్నారు. బరహంపూరు దక్షిణ భాగమున బాగీరథిగట్టు తెగనట్లున్నది. ప్రజలు చాల భయపడుచున్నారు.

ప్రజలు లేచిపోవలెనని పట్టణములోను సమీపగ్రామములలోను అధికారులు సాటింపు చేయించిరి.

పద్మానదికి నేడు 64. 24. అడుగుల నీరువచ్చినది. 59 యేళ్ల మధ్యయింత హెచ్చుగా యెన్నడును వరదరాలేదు. విరామము లేకుండవర్షములు కురియుచున్నవి: అందువలన, ప్రజలు చాల కష్టపడుచున్నారు. అని రాజషాయి నుండి వార్త వచ్చినది.

మూర్షదాబాదు పట్టణము (అజంగంజ్) లోని కినియట్టు పట్లగ్రామములోనికి నీరు వరద వచ్చినది. మనుష్యులను కొట్టుకొనిపోవుచున్నారు. పశువులు కొట్టుకొనిపోవుచున్నవి. చాలయిళ్లు కూలినవి. వరదనీరు పోవుటకు రైలుగట్టు అడ్డుగానున్నది. అజంగంజి నగరమునకునుమణిగ్రామునకును మధ్య ఐ. ఇ. రైల్వేగట్టును తెగగొట్టినచో నీరు వెడలిపోవును, ఇపుడున్న తూములలోనుండు నీరు త్వరగా పోవుటలేదు. ఇపుడు యీ రైలుమార్గమున రైళ్లునడుచుటలేదు గాన దీనిని తెగగొట్టుటవలన రాకపోకలకెట్టిఅభ్యంతరమునుకలుగదుగాని రైల్వేబోర్డువారు దీనికి అనుమతి నియ్యగోరెదము అని నెనుక భారత అసెంబ్లీసభ్యుడైన భూపతి సింహగారు నిన్నటి రైల్వేబోర్డువారికిని భూలాభాయి అఖిల చంద్రదత్త బి. చాసుగార్లకును తంతివార్తల నంపెను. (అ. ప్రె.)

కలకత్తా, ఆగస్టు 18:—

నదులలో నీరు యింకను హెచ్చుటవలన ఇ. బి. రైల్వేలోకలు ఖలీఫట్టుపర స్టేషనులో సగం వరయిలుకును బియ్యాపపూరగుకును మధ్యను రైలుగట్టు క్రుంగిపోయినది. 17-వ తేదీ రాత్రి 8 3/4 గంటలనుండి నేడు సాయంకాలము 6 గంటలవరకును రైళ్ళు సరాసరిగా నడువలేదు. నీరు యింకను హెచ్చినచో మధుర్కలికి ఆవల 48 గంటలవరకును రైళ్ళు నడువవు. అని రైల్వేఅధికారి తంతినంపెను.

మూర్షదాబాదుజిల్లాలో వరదలవలన నష్టపడిన నిరుపేదలకు ఉచితముగానిచ్చుటకు 10 వేల రూపాయలను, రైతులకు ఒకులిచ్చుటకు 50 వేల రూపాయలను బెంగాలు దొరతనమువారు కాంక్షనుచేసిరి.

సుబఖరుపూరులో పంటలు పోయినందున పెక్కులక్షల రూపాయలు నష్టముకలిగినది.

బీహారులో మాంఘరులో 300 చదరపుమైళ్ళ ప్రదేశములో వరదలవలన నష్టముకలిగినది. చాల తడవలు మునిగినందున చాలమంది మృతినొందినట్లుగూడ వార్తలువచ్చినవి.

బెంగాలులో నడియాజిల్లాలో మెహర్పూరు సబుడివిజనులో కొన్నిరోజులనుండి టపాలను బటువాడా చేయుటలేదు.

11 మంది చనిపోవుట

నేడు ఉదయమున ఒకబస్సులో 27 మంది ప్రయాణికులు రయిసినుండి భోపాలు పాగరు కోర్డునిమాదుగా భోపాలుపెళ్ళుచుండగా భోపాలుకు 13 మైళ్ల దూరమునన్న, బెటవాంలేన నీటిలో మునిగియుండెను. డ్రైవరు బస్సును వంతెనమీదికి పోనిచ్చుచుండగా యేటిపడిపోగా బస్సు నీటిలో నడిపోయినది. డ్రైవరును మరి 11 మంది ప్రయాణికులును కనబడలేదు. రక్షింపబడిన 11 మందియును బ్రతికిరి. వారిలో కొందరికి కెబ్బలు తగిలినవి. (అ. ప్రె.)

జెకోస్లావేకియా క్రొత్తసమస్య

స్లావేకియనులకుకూడ స్వపరిపాలన కావలెను

సూడేటను జర్మనుల కోరికలు యీడేర్పబడలేదు

ప్రేగ్, ఆగస్టు 20:—

జెకోస్లావేకియా రాజ్యంలో జెక్కులను జాతివారును, స్లావేకియనులను జాతివారును, సూడేటను జర్మనులను తాము విస్తరించియున్న ప్రాంతమంతయును తమకు స్వపరిపాలిత రాష్ట్రముగా నుండవలెనని ఆందోళన చేయుచునేయున్నారు. గత పెక్కువారములనుండియు యీవిషయమై పరిష్కారముచేయుటకు జెకోస్లోవేకియా ప్రభుత్వమువా రెంత ప్రయత్నించినను సూడేటను జర్మనులకును జెక్కులకును సమాధానపేర్పడనే లేదు. ప్రభుత్వములోని ఉన్నతోద్యోగపదవులను సూడేటను జర్మనులను నియమించెదమని ప్రభుత్వమువారు తీర్మానించిరి. ఇది కొంతవరకు సద్భావమునే సూచించుచున్నది. కాని సూడేటను జర్మనులు కోరిన 8 కోర్కెలను వెనవేరవలయునని వారు పట్టుదలగానున్నారు. ప్రభుత్వమువారు ఇంకను ఆలోచించవలసియున్నదనుచున్నారు.

